వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 8, ఆగష్టు , 2023 16 పేజీలు

## బాధితులకు అండగా కలెక్టర్



16లో..

# విషజ్వరాలతో విలవిల



- డెంగ్యూ, మలేరియా జ్వరాలతో ఆసుపత్రిపాలు
- దోమలతో వణికిపోతున్న ప్రజలు
- మున్సిపాలిటీలో ఇంతవరకు ఫాగింగ్ జాడేలేదు
- పంచాయతీ సిబ్బంది సమ్మెతో గ్రామాలు విలవిల

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** వర్షాకాల సీజన్ ప్రారంభమవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జిల్లా ప్రజలు దోమకాటుకు గురవుతున్నారు. ఈ దోమకాటుతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాదులతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మున్సిపాలిటీలో చెత్తచెదారం, బురద గుంటల్లో నెల్వఉన్న నీరు, సైడ్డ్రైనేజీ నిండి నీరు పైకి రావడంతో మట్టి విపరీతంగా పెరుకుపోయింది. తద్వారా పందులు స్వైరవిహారం చేయడంతో దోమలు బెడత మరీ ఎక్కువైంది. దీంతో రాత్రయితే చాలు దోమకాటుతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మున్సిపాలిటి కేంద్రంలో ఇంతవరకు ఎలాంటి దోమల నివారణకు ఫాగింగ్ చేసిన దాఖలాలే లేవు.

వివరాలు 13లో..





2లో..

## లారీ బీభత్సం

- వాహనాలు, వ్యక్తిపైకి దూసుకెళ్లిన వైనం
- వ్యక్తి మృతి 8 ద్విచక్రవాహనాలు ధ్వంసం

**భూపాలపల్లి, ప్రభాతవార్త :** లారీ బీభత్సం సృష్టించింది. అతివేగంగా వెళ్లి ఓ వ్యక్తిని, అలాగే 8 ద్విచక్రవాహాలను, రెండు కార్లపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్సెంటర్లో మధ్యాహ్న సమయంలోచోటు చేసుకుంది.



2లో..

## ప్రభుత్వ వాహనాలు నామమాత్రమేనా

పలుకుబడి ఉన్నవారికేనా వాహనాల కేటాయింపు
పేదలవారి పరిస్థితి ఎంటి..?

**మహబూబాబాద్, ప్రభాతవార్త :** జిల్లాపరిధిలోని ఏరియా ఆసుపత్రిలో ఉన్న ప్రభుత్వ 102 వాహనాలు పెరుకు మాత్రమే. పలుకుబడి ఉన్నవారికే సేవలందుతున్నాయని, పేదవారు ప్రయివేట్ వాహనాల్లో వెళ్లాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.



16లో..

## రైతుల భూములను తీసుకోవాలని ఓసీ త్రీలో ధర్నా

**గణపురం, ప్రభాతవార్త:** మడంలంలోని నగరంపల్లి శివారులోని సర్వే నంబర్.200లో గల 35ఎకరాల వ్యవసాయ భూమిని సింగరేణి యాజమాన్యం తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, ఓసీ త్రీలో రైతులందరూ ధర్నాకు దిగారు.

- ఓసీ వరద నీటితో పనికారాకుండా వ్యవసాయ భూములు
- నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్
- ఓసీలో 2గంటలు నిలిచిపోయిన వాహనాలు

# గద్దర్ మరణం తీరని లోటు రాదండి దేవేందర్



**పరకాల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రముఖ ప్రజా గాయకుడు రచయిత, కవి, గద్దర్ మృతి సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఉత్తమ తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్ అన్నారు. సోమవారం ఆయన మృతి పట్ల స్థానిక అమరదామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజలను తన గానంతో చైతన్య పరిచిన గొప్ప నాయకుడు గద్దర్ అని కొనియాడారు. తన ఆట పాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యాన్ని రగిలించిన గద్దర్ ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి, తుది శ్వాస వరకు ప్రజల కోసమే బతికిన గొప్ప సంస్కృతిక సేనాని అని కొనియాడారు. ఆయన పాట స్ఫూర్తితో తెలంగాణలో ఎందరో కళాకారులు, గాయకులు వచ్చారని తెలిపారు. ప్రపంచం ఒక గొప్ప ప్రజాకవిని కోల్పోయిందని అన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాలకు జీవితాంతం అండగా నిలిచిన మహనీయుడు గద్దర్ అని ఆయన సేవల్ని కొనియాడారు. జానపదాలతో మరణం బడుగు, బలహీణ వర్గాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగొట్టు శంకర్, మదాసి రామ్మూర్తి బొడ్డుపల్లి సురేష్ పాల్గొన్నారు.

# విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

## ఎంఎస్‌పి జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్

**పరకాల, ఆగస్టు 7, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో ఎమార్పిఎస్ మండల ఇంచార్జి బొచ్చు అనంత్ అద్యక్షతన హాలో మాదిగ ఛలో హైదరాబాద్ విశ్వరూప సభ విజయవంతానికి విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ షెడూయల్ కులాల వర్గీకరణ బిల్లును బిజెపి ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశంలె ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో మంద కృష్ణ మాఇగ నాయకత్వంలో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆగస్టు రెండో వారంలో జరగబోయే భారీ బహిరంగ సభను మాదిగలు కుటుంబ సమేతంగా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమార్పీఎస్ నాయకులు బొచ్చు తిరుపతి, మహిపాల్, రాజు, ఆనందం, తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు అనుక్షణం అండగా నిలిచిన కార్పొరేటర్

## బాదితులకు సాయం అందించిన సేవా సంస్థలు

## 18 రకాల నిత్యవసర సరుకుల పంపిణి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మహానగరంలోని 28వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్, సంతోషిమాతకాలనీ, సాయినగర్, కాలనీలు, పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకొని దాదాపు ఇండ్లపై నుండి వరద నీరు ప్రవహించిన సంగతి తెలిసిందే. ఆ పరిస్థితులలో ఆస్థి నష్టంతో పాటు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కాలనీవాసులకు స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అనుక్షణం అండగా నిలిచారు. బాధితుల పరిస్థితులను చూసి చెల్లించి పోయి భారీ వర్షాలు కురస్తున్న రోజులలో వారు వ్యక్తిగతంగా బాధితులకు పుణరావాస కేంద్రాల ద్వారా భోజన సదుపాయలు, మౌళిక వసతులతో పాటు వారిని అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఈ క్రమంలో చేయి చేయి కలిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుందనే దృడ సంకల్పంతో సర్వం కోల్పోయిన ముంపు బాధితులకు స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ చొరవతో సన్నబియ్యంతో పాటు 18 రకాల నిత్యవసర సరుకులు సమకూర్చిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, గందె కలప్పన నవీన్, సుఖీభవ ఫౌండేషన్ ఫలనీ సేవాదళ్, వారు సుమారు 400 కుటుంబాలకు స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్, వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, మట్టెవాడ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, వీరి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అంతేగాకుండా 18 రకాల నిత్యవసర సరుకులతో పాటు 500 మందికి పైగా భోజన ఏర్పాట్లు చేసిన సుఖీభవ ఫౌండేషన్ , ఫలనీ సేవాదళ్, స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌లకు స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు ఇవ్వడమే కాకుండా నలుగురుతో సహాయం చేయించి నిరుపేదలకు అండగా ప్రజా సేవకే అంఖితమైన ఇలాంటి ఎమ్మెల్యే కార్పొరేటర్ ఉన్నందున గర్వపడుతున్నామని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిని రవి, బర్మా స్వామి, గోడిశాల పాండు, శంకర్‌సింగ్, మల్లెబోయిన సత్యనారాయణ, సిద్ధిరాములు, శ్రీపతి శ్రీహరి, నరసింహారెడ్డి, కుక్క డప్పు, దయాసాగర్, బొడ్ల రవీంద్రనాథ్, ఉప్పుల అనిల్, వెంకన్న, చెల్పూరు రవి, కుమార్, రంగు, మదు, సిరిమల్లె సత్యనారాయణ, చెట్టు సదానందం, మడిపోజు ప్రకాష్, శ్రీకాంత్, వాగ్దేవి కాలేజి విద్యార్థి నాయకుడు అఖిల్ వారి బృందం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# శాంతి భద్రతలే లక్ష్యంగా విధులు

## అసంఘీక కార్యకలాపాలకు చోటు లేదు

## ప్రతీ గ్రామంపై ప్రత్యేక నిఘా. ఎస్ఐ రవికుమార్

**మంగపేట ఆగస్టు 7, ప్రభాతవార్త**

శాంతి భద్రతలే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని, అసంఘీక కార్యకలాపాలకు చోటు లేదని ప్రతీ గ్రామం నిఘానీడలో ఉన్నాయని దీనిని దృష్టిలో ఉంచుకోవాలని మండల ప్రజలకు సూచించారు. మంగపేట మండలంలో నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ రవికుమార్ సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంగపేట మండలంలో పోలీసులు వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయులు, ప్రజా సంఘాలు మహిళలు, యువత పోలీసుల విధులకు సహకరించాలన్నారు. త్వరలో ఎన్నికలు రానున్నాయని మండలంలో శాంతి భద్రలే లక్ష్యంగా పని చేయాల్సి ఉందని ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని మండలంలో జరిగే అసంఘీక కార్యకలాపాలను అణచివేసేందుకు యువత పోలీసులు సహకరించాలన్నారు. ఎలాంటి సమాచారమైన స్వయంగా తెలప వచ్చని 24గంటలు తెలుపవచ్చొన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఒడల అధ్యక్షులు, ప్రదాన కార్యదర్శి వడ్ల కొండ వీరయ్య, గౌరవ సలహాదారులు ఎర్రం స్వామి, ధర్మపురి శ్రీనివాస్, వడ్లండ శ్రీనివాస్, మఠం రమేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, కటుకూరి సా ంబశివరావు, అక్కపెల్లి రాజేష్, పాత్రికేయులు అకినేపల్లి వెంకటేశ్వర్లు, ఇషాక్, ఇప్పాల నరేష్, పవన్‌కుమార్, జానపట్ల జయరాజ్, పల్లపు రమేష్, శివ మహేష్, అజ్జూ తదితరులు పాల్గొన్నారు.

# నా కుమారుడిని కాపాడండి...

# పంచాయతీ కార్యదర్శి వేడుకోలు

**రాయపర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త**

రాయపర్తి మండలంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న గుగులోతు అశోక్ కుమారుడికి తలసేమియా వ్యాదితో బాదపడుతున్నారు. కాగా తన కుమారుడికి 15 రోజులకు ఒకసారి హైదరాబాద్‌లో రక్తాన్ని ఎక్కిస్తున్నట్లు ఇప్పటి వరకు 50 సార్లు రక్తాన్ని ఎంక్కించినట్లు తెలిపారు. రక్తం ఎక్కించకపోతే ఇలాంటి పిల్లలు బ్రతుకరు దీనికి శాశ్వత పరిష్కారం ఏమిటంటే ఎముక ములుగా మార్పిడి చికిత్స(బీఎంటీ) ఇది చాలా కాంప్లెక్స్ ట్రీట్మెంట్. దానికి గాను ఎముక ములగ దాత(డోనర్) నా యొక్క ఆరు సంవత్సరాల కూతురు తన నుండి ఎముక ములుగాను సేకరించి నా కొడుకుకు ఆపరేషన్ చెసి ఎక్కిస్తారు. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న ట్రీట్మెంట్ దీనికి 40 లక్షల దాక ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపినట్లు దయామయులైన మిత్రులు మీకు తోచిన ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి నా కొడుకుని కాపాడాలని వేడుకుంటున్నారు. ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం నెంబర్ 9963899318 నెంబర్‌ను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

# లారీ బీభత్సం

(మొదటి పేజీ తరువాయి..)



వివరాల్లోకి వెళితే.. కాళేశ్వరం వైపు నుంచి భూపాలపల్లి మీదుగా పరకాల వైపుకు వెళ్తున్న ఏపీ24-4447 అనే నెంబర్ గల లారీ టైర్ పగిలిపోయి ఒక్కసారిగా రోడ్డు పక్కన గల వాహనాలపైకి దూసుకెళ్లింది. ఇదే సమయంలో అక్కడే ఉన్న భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని వెలిశెట్టి రంజిత్ (32) అనే వ్యక్తిని కూడా ఢీకొట్టగా బైకుకు, లారీకి మద్యలో సదరు వ్యక్తి ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకొని లారీ కింద ఇరుక్కున్న వ్యక్తిని తీసేందుకు క్రేన్‌ను తీసుకొచ్చి సహాయ చర్యలు చేపట్టారు. సుమారు రెండు గంటల పాటు అతన్ని



బయటకు తీసేందుకు శ్రమించారు. ఆ తదుపరి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.యి మృతి చెందాడు తొలుత జిల్లా కేంద్రంలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు పంపించారు. రంజిత్ చికిత్స పొందుతూ మృతి చెందాడు కాగా, మృతుడు రంజిత్ కేటీపీపీలో ఆర్టీజన్ కార్మికుడుగా పని చేస్తున్నాడు. గత ఆరు నెలల క్రితం ఆయనకు వివాహమైంది. ఇదిలా ఉంటే.. ఈ ప్రమాదానికి కారణంగా లారీ డ్రైవరేనని, మద్యం మత్తులో ఉండటం మూలంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చర్చించుకున్నారు.ఘటన స్థలాన్ని డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై శ్రావణ్‌కుమార్‌లు పరిశీలించారు. సీఐ, ఎస్సైలు దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టి.. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూశారు.

# ప్రభుత్వ వాహనాలు నామమాత్రమేనా

(మొదటి పేజీ తరువాయి..)

వివరాల్లోకి వెళితే.. ఇటీవల ప్రసవవేదనతో ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళ ఆసుపత్రిలో ప్రసవించి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఆసుపత్రి వైద్యులు సోమవారం ఉదయం 10.30గంటలకు డిశ్చార్జి చేశారు. దీంతో తాము ప్రభుత్వ వాహనం(102)లో ఇంటికి వెళ్లేందుకు సిబ్బందిని అడుగగా ఆ రూటుకు వేరేవారు ఇంకా ఎవరైనా ఉంటే వస్తాం ఒక్కరి కోసం వాహనం రాదని, డీజిల్ చాలా ఖర్చు అవుతుందని కరాఖండిగా చెప్పడంతో దీంతో ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో గత్యంతరం లేక మధ్యాహ్నం వరకు వేచిచూసి చివరకు ఆటో మాట్లాడుకొని వెళ్లిపోయారు. దీంతో అక్కడున్న వారు ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఫోన్‌చేసి అడుగగా అది నా పరిధిలో లేదు డియం అండ్ హెచ్‌వో పరిధిలో ఉంటది వారిని అడుగండని చెప్పాడు. దీంతో వారు డియంఅండ్‌హెచ్‌వోకు ఫోన్‌చేయగా తిరిగి సూపరింటెండెంట్‌ను అడుగండని బదులిచ్చాడు. గత కొన్ని రోజుల నుండి ఇదే తతంగం జరుగుతుందని, దీంతో అసలు ఆసుపత్రిలో ఏం జరుగుతుంది వాహనాలను ఆసుపత్రిలో ఉంచుకొని ఒకరిమీద ఒకరు పొంతనలేని సమాదానాలు చెప్తున్నారని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇది ఇలా ఉండగా బీద ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సులభంగా క్షేమంగా వారు ఇంటికి చేరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వాహనాలను ఏర్పాటు చేస్తే ఇక్కడి వైద్యాధికారులు మాత్రం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



గడ్డిమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..నేరేళ్ల శ్రీనివాస్(40) అనే వ్యక్తి మద్యానికి బానిసై తాగిన ప్రతిసారీ గొడవ చేస్తూ సైకోలాగా ప్రవర్తించేవాడని తెలిపారు. తాగిన మత్తులో శ్రీనివాస్ ఏంచేస్తున్నాడో తెలియని స్థితిలో ఆదివారం రాత్రి సుమారు 11:30గంటలకు గడ్డిమందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య నేరేళ్ల రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.అభినవ్ తెలిపారు.

# కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

- కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్



ప్రభాతవార్త– హన్మకొండ:

కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. ఆడిటోరియం, ఎంట్రెన్స్ సౌండ్ సిస్టం, సీటింగ్ పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కాళోజీ ప్రతిష్ఠ ప్రతిబింబించేలా నిర్మాణం ఉండాలి. పనులను విభజించుకొని, సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ గతంలో సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కూడా ఇంజనీరింగ్ ప్లానింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి కళాక్షేత్ర పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్రావ్, డీఈ రఘునందన రావు, ఏఈ భరత్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దశల వారిగా ఉద్యమం

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటాలు చేయడం జరుగుతుందని యుఎస్‌పీసీ జిల్లా నాయకులు కునమల్ల కొమ్మాలు, దార్ల రవీందర్‌లు అన్నారు. నర్సంపేట మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం(ఎంఆర్‌సి) కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయుల సమస్యలపై ఈ నెల 12న జిల్లా కేంద్రాలలో ర్యాలీలు, సెప్టెంబర్1న హైదరాబాద్ నిర్వహిస్తున్న మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కొమ్మాలు, రవీందర్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు, పెండింగ్ బిల్లులు సీపీఎస్ రద్దు,పీఆర్సీ కమిటీ నియామకం ఐఆర్ ప్రకటన పై ఉద్యమించడం జరుగుతుందన్నారు. 317 జీవో బాధితుల పరిష్కారం,పండితుల పదోన్నతులు,ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయాలన్నారు. సమస్యలపై ఉద్యమించడం జరుగుతుందన్నారు. ర్యాలీలలో ,మహాధర్నాలలో ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం వసుమతి, ఎస్‌కే సర్దార్, పుజారి రవి, కె నాగేశ్వర్లు, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగాయకుడికి శ్రద్ధాంజలి

ఖానాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉర్రూతలూగించిన ప్రజా గాయకుడు గద్దర్‌కు మండల బిఆర్ఎస్ నాయకుడు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మివెంకటరామ్‌నర్సయ్య, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ వెంకటరెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు బొప్పిడి పూర్ణ, సర్పంచ్‌లు ప్రవీణ్, ఐలయ్య, దాసరి రమేష్, ఉపేందర్‌రెడ్డి, మౌలాన, సుధాకర్, బూక్య వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- రాస్తారోకో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికులు

నెక్కొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ అన్నారు. సోమవారం మండలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని 15వ తేది నుంచి కరెంటు వాటర్ బంద్ చేస్తామని ప్రజల్లో తిరిగి కరపత్రాలు ఇస్తామని అప్పటికి సమస్య పరిష్కరించకపోతే సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేస్తామని 33 రోజుల నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు ఎండ సైతం వాన సైతం లెక్కచేయకుండా సమ్మె కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా మాపై జాలి పుట్టడం లేదు తక్షణమే మా డిమాండ్స్ పరిష్కరించి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాషా, వంగల శ్రీనివాస్, కిషోర్, సతీష్, బర్ల రాజు, రవి, సాయిలు, రాధకిష్ట, మాదారు రవి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణచైతన్య ఆధ్వర్యంలో అన్నదానం



చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త

బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని కృష్ణచైతన్య సహకారంతో స్థానిక ఫ్రెండ్స్ యువజన సంఘం సంయుక్తంగా అన్నదానం చేపట్టగా కాలనీ వాసులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కాగా అన్నదానం నిర్వహించడం పట్ల కృష్ణచైతన్యకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బర్ల దేవదాసు సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు, ఎస్టీసెల్ అధ్యక్షుడు నర్మెట్ల సాంబయ్య, సాదు నర్సింగరావు, యాకుబ్, విక్రమ్, యూత్ అధ్యక్షుడు బొరపాక నవీన్, అనిల్, జంగిలి అజయ్, ఆకులపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులానికి ట్యూబ్‌లైట్ల బహూకరణ

చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులానికి దాతలు ట్యూబ్‌లైట్లను అందించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సమాచార పరిరక్షణ హక్కు చట్టం బాధ్యులు, సాదబోయిన రాజు, జాటోతు యాకుబ్ ముందుకు వచ్చారు. కొనుగోలు చేసిన పది ట్యూబ్‌లైట్లను సోమవారం గురుకులంలో స్పెషల్ ఆఫీసర్ మెట్టుపెల్లి జ్యోతికి అందించారు. కాగా గురుకుల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమానికి ట్యూబ్‌లైట్లు అందించిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు షహీనా, పల్లవి, రాజ్యలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉపసర్పంచ్

నెక్కొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త



నెక్కొండ మండలానికి చెందిన సూరిపల్లి గ్రామ ఉపసర్పంచ్ సుక్క ఐలయ్య నాలుగో వార్డు మెంబర్ పిట్టల శ్రీకాంత్ ఏఐసీసీ నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పరిపాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శివకుమార్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు లావుద్య మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం వంటివి

నల్లబెల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త



అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు అమృతం వంటివని ఐటిడీక సూపర్‌వైజర్లు రూప్సీ రాణి శ్యామల పేర్కొన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని నాలుగు అంగన్వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తల్లులకు తల్లిపాల విశిష్టత పట్ల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ముర్రుపాలు బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, సునిత, సువర్ణ, భాగ్యలక్ష్మి, అనీఫ్‌తో పాటు తదితరులు గర్భిణీ స్త్రీలు, తల్లులు, చిన్నారులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి కుటుంబానికి అండగా సర్పంచులు

రాయపర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి గ్రామం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుగులోతు అశోక్ కుమారుడు గుగులోత్ శివరాజన్(3) గత కొన్ని సంవత్సరాలుగా తలసేమియా వ్యాధితో బాధపడుతుండగా చికిత్సకు సుమారు 40 లక్షల రూపాయలు కావలసి ఉండగా వైద్యం చేయించే ఆర్థిక స్తోమత తన దగ్గర లేకపోవడంతో దాతల సహాయం చేయాలని కోరగా మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్ లేతాకులా సుమతి యాదవరెడ్డి 500, మైలబు నగర్ సర్పంచ్ గాదె హేమలతరవీందర్ రెడ్డి 3000 రూపాయల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు.

# ఎస్సైలుగా ఎంపికైన గ్రామీణ కుసుమాలు

**-ఆనందోత్సాహంలో తల్లిదండ్రులు**

మల్హర్‌రావు, ఆగస్టు 7, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు అమ్మాయిలు పట్టుదలతో చదువుకొని ఎస్ఐలుగా ఎంపికై ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఒక్కొక్క ఉద్యోగానికి లక్షల అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ పోటీ తత్వాన్ని తట్టుకొని అందుకు తగ్గట్టుగా కఠోరమైన శిక్షణ పొంది విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించగలమని నిరూపించారు ఈగ్రామీణ కుసుమాలు. వివరాల్లోకి వెలితే..మల్హర్‌రావు మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన బానోతు గీత, చిన్నతూండ్ల గ్రామానికి చెందిన నారా రుచిత్ర అనే ఇద్దరు యువతులు సోమవారం వెలువడిన ఎస్ఐ ఫలితాల్లో ఎంపికయ్యారు.

**-ఎస్ఐగా గీత ఎంపిక**

అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన బానోతు లలిత-సమ్మయ్య దంపతుల కుమార్తె బానోతు గీత. పదవ తరగతి వరకు పెద్దపల్లి జిల్లాలోని 8ఇంక్లైన్ ఆకలనీలో చదువుకున్నారు. గోదావరిఖని గాంధీ డిగ్రీ కళశాలలో డిగ్రీ చదివి ఇటీవల నిర్వహించిన ఎస్ఐ పరీక్షలకు హజరై సివిల్ ఎస్ఐగా ఎంపికయ్యారు. గ్రూప్ వన్, కానిస్టేబుల్ పరీక్షలకు సైతం గీతా ఎంపికయ్యారు. డిఎస్‌పి కొలువు సాధించడం తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఎస్ఐ కొలువు సాధించడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు స్థానిక సర్పంచ్ జగన్ నాయక్, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు.

**-సివిల్ ఎస్ఐగా సుచిత్ర**

చిన్నతుండ్ల గ్రామానికి చెందిన నారా లక్ష్మీ-రామయ్య దంపతుల కూతురు నారా సుచిత్ర. సివిల్ ఎస్ఐగా ఎంపికయ్యారు. గతంలో సుచిత్ర సింగరేణి నిర్వహించిన కొలువుకు పరీక్షలు రాసి జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగ ఎంపిక కోర్టు



పెండింగ్‌లో ఉంది. కాగా ఇటీవల నిర్వహించిన ఎస్ఐ పరీక్షకు హజరై సోమవారం విడుదలైన తుది ఫలితాల్లో సివిల్ ఎస్ఐగా ఎంపికయ్యారు. 10వ తరగతి వరకు మల్లారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించి ఇంటర్, బిటెక్ బాసర ట్రిబుల్ ఐటీలో చదివారు. తండ్రి రామయ్య వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్నారు. సుచిత్ర ఎస్ఐగా ఎంపికవడంతో తల్లిదండ్రులు, సర్పంచ్ పులిగంటి మమత-నర్సయ్య, గ్రామ ప్రజలు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన ఈఇద్దరు అమ్మాయిలు ఉన్నత ఉద్యోగాలు సాధించడం పట్ల ఎందరికో ఆదర్శంగా నిలిచారని పలువురు అభినందిస్తున్నారు.

## మోరంచ వరద బాధితులకు చేయూత

**-30మంది నిరుపేదలకు నిత్యవసరాల పంపిణీ**

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామం అతలకుతలం అయ్యింది. దీంతో చాలా మంది నిరాశ్రయులయ్యారు. కాగా 30మంది నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చే ఒదుకు కాటారం మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బొమ్మన తిరుపతి, శ్రీకాంత్, రాము, శ్రీకాంత్, రాము, శ్రవణ్, రఘు, సురేష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడె మోసి నివాళులర్పించిన చల్ల నారాయణ రెడ్డి

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లికి చెందిన ఎలక్ట్రికల్ దుకాణ యజమాని గుండా శ్రీశైలం సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. కాగా శ్రీశైలం భౌతికకాయానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం శ్రీశైలం అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు.

## నూతన అధికారులకు ఘన సన్మానం

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కాటారం ఎస్ఐ ఎం.అభినవ్‌ను, కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజును బహుజన ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి రాజు మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఇరువురు అధికారులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమాల్లో ఆత్కూరి బాలరాజు, ఆయూబ్ ఖాన్, సమ్మయ్య, రణధీర్, పంతకాని సదవలి, త్రివేణీ తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన ఫోటో స్టూడియో ధరలు

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



ముడి సరుకులు, విద్యుత్ బిల్లులు పెరిగి నందున ఫోటో స్టూడియో ధరలను పెంచడం జరుగుతుందని శ్రీ అయ్యప్ప ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సోమవారం వెల్లడించింది. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆర్యలీ నిర్వహించి, పెరిగిన ధరలకు అనుకూలంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కనుకుల శివ, ఉపాధ్యక్షుడు మేకల రమేష్, ప్రధాన కార్యదర్శి బోల్లేడ్ల రాజబాబు, యూనియన్ సభ్యులు గుమ్మడి సందీప్, రాజేశ్వరి, దేవేందర్, స్మార్ట్, శివ, శ్రీకాంత్, ప్రకాష్, వాసు, ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

మహముత్తారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని నర్సింగాపూర్ జీపీలో తల్లిపాల వారోత్సవాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అంగన్ వాడీ టీచర్లు తల్లిపాల ప్రాముఖ్యత, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని చెప్పారు. వారోత్సవాలకు హజరయిన గర్భిణీలు, బాలింతలు, టిహెచ్ఆర్ పిల్లల తల్లులు, వార్డు సభ్యురాలు సంధి శ్రావణి, కిషోర బాలికలు, అంగన్‌వాడీ టీచర్లు పి.నిర్మల, ఏ.స్వరూప, పద్మ, ఆయాలు హెచ్.కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

మహముత్తారం, ఆగస్టు 7, ప్రభాతవార్త

స్కూల్ బ్యాగ్ ఛాలెంజ్-2023 పిలుపు మేరకు చాలామంది దాతలు తమవంతుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్కూల్ బ్యాగులను గిఫ్ట్‌గా ఇవ్వడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. అలా దాతల సహాయంతో సోమవారం మహముత్తారం, కొత్త మహముత్తారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మహముత్తారం(అదవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి చేతుల మీదుగా 111మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ బ్యాగ్ ఛాలెంజ్-2023 ఛాలెంజ్ రైజర్ అయినటువంటి సిఆర్పిఎఫ్ జవాన్ మనోహర్, ఇతర పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయురాళ్లు శ్రీదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.






## త్వరితగతిన పనులను పూర్తి చేయాలి

**-ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఇబ్రహీంపల్లిలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. భవన నిర్మాణం పూర్తయిందని, భవనంలోపల ఎలక్ట్రికల్ పనులు నడుస్తున్నట్లు తెలిపారు. కావున త్వరితగతిన అన్ని పనులను పూర్తి చేసి నిర్దేశించిన సమయంలోగా అందుబాటులోకి తీసుకురావాలని ఎంపిడిఓ సూచించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన-రాజేష్, ఉపసర్పంచ్, పంచాయతీ రాజ్ ఏఈ అశోక్ కుమార్, బయ్యారం మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో గద్దర్‌కు ఘన నివాళి

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



రెండు రోజుల ఎఫ్ఎల్ఎన్ ఇంగ్లీష్ శిక్షణలో భాగంగా మొదటి రోజు సోమవారం జడ్పీహెచ్ఎస్ కాటారంలో నిర్వహించారు. జిల్లాలో కాటారం మండలాన్ని మొదటి స్థానంలో నలిపినందుకు ఉపాధ్యాయులకు మండల నోడల్ ఆఫీసర్ మీసా రాజమల్లయ్య శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈఏడాది కూడా మళ్లీ మొదటి స్థానంలో నిలవాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ ఎఫ్ఎల్ఎన్‌లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు సంవర్ధవంతంగా బోధన చేయాలని, అన్ని రంగాలలో పిల్లల యొక్క అభివృద్ధిలో పూర్తి సామర్థ్యాలను సాధించాలని సూచించారు. మొదట గద్దర్ అకాల మరణంతో వారు తెలంగాణ సమాజానికి, విప్లవ ఉద్యమంకు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. ఆర్‌పిలు రాజు, పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయులు సత్యం, మోహన్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు భోజనం ఏర్పాటు

మహముత్తారం, ఆగస్టు 7, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె సోమ వారంతో 33వ రోజుకు చేరుకుంది. కాగా మహముత్తారం మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్నటువంటి పంచాయతీ కార్మికులకు మహముత్తారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు సోమవారం భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారికి పంచాయతీ కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తుల స్వీకరణ

కాటారం, ఆగస్టు 7, ప్రభాతవార్త

నేటి నుండి గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీలోగా తహశీల్దార్ కార్యాలయంలో గల ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వారు తెలిపారు. స్వంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి ఇంటి ఖాళీ స్థలానికి సంబంధించిన ధృవపత్రాలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, వికలాంగుల ధృవీకరణ పత్రం(అప్షనల్), రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తుకు జతపరిచి ఇవ్వాలని కోరారు. కావున అర్హులైన వారు దరఖాస్తు ఫారంపై వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ నాగరాజు తెలిపారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు సత్వరమే అందజేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



ప్రభాతవార్త- హన్మకొండ: అర్హులకు ప్రభుత్వ పథకాలు సత్మరమే అందించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధిఆకరులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణి, జీవో 59 నోటరి భూముల క్రమబద్దీకరణ, బీసీ మైనార్టీలకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణి, దళితబందు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం క్రింద ఉన్నత లక్ష్యాలను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని దానికి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ప్రతి జిల్లకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు. హనుమకొండ కలెక్టర్లు వీడియా కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, జిల్లా అటవీశాఖ అధికారి వసంత లావణ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాట యోధుడు గద్దర్‌కు నివాళ్లు అర్పించిన భారత న్యాయ వాదుల సంఘం




ప్రభాతవార్త- హన్మకొండ
భారత న్యాయవాదుల సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రజా పోరాట యోదునికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఐఏఎల్ జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ మాట్లాడుతూ బడుగు, బలహీణ వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తూ తన ఆటపాట మాటలతో ప్రజలను చైతన్యవంతం చేసి అన్యాయంపై తిరుగుబాటు బావుట ఎగురవేసిన గొంతుక మూగబోవడం తెలంగాణ ప్రజానీకానికి ఎంతో నష్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొసం గజ్జ కట్టి గంతులేసి ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించి తన పాటల ద్వారా తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమనాథం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు తోకల జితేందర్‌రెడ్డి, ఐఎల్ నాయకులు కొత్తపల్లి చిరంజీవి, కరుణాకర్, రమేష్, నఅఇల్, దేవేందర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌కు ఘన నివాళ్లర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు



ప్రభాతవార్త- హన్మకొండ: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రజల సందర్శనార్థం ఉంచిన ప్రజా గాయగకుడు, ప్రజాయుద్ధనౌక, వాగ్గేయకారుడు గద్దర్ పార్ధీవ దేహాన్ని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ఆరూరి రమేష్, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. గద్దర్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మంత్రి ఎర్రమెల్లి మాట్లాడుతూ తన ఆట పాటలతో ప్రజల్లో చెరగని ముద్ర వేసిన గద్దర్ లేని లోటు ఎవరు తీర్చలేరన్నారు. తన జీవితం మొత్తాన్ని ప్రజల కోసమే దారపోశారన్నారు. బుర్ర కథ కళాకారుడుగా ప్రారంభమైన గద్దర్ కళా జీవితం విలువ ఉద్యమాలతో మమేకమై తెలంగాణ ఉద్యమంలో అతున్నత స్థాయికి చేరింది. పాటబతికి ఉన్నంత కాలం ఆయనా బతికే ఉంటారన్నారు. ఆయన కీర్తి అజరామరం శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియ జేస్తున్నామన్నారు. త

# ఇది చేనేత కార్మికుల ఆత్మగౌరవ దినం

**- చేనేత దినోత్సవంలో వక్తలు**



పరకాల, ఆగస్టు 7, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులను గుర్తించి వారి కోసం 2015 ఆగస్టు 7న జాతీయ చేనేత కార్మికుల దినంగా గుర్తించడం ఆత్మగౌరవ దినమని వక్తలు పేర్కొన్నారు. సోమవారం చేనేత కార్మికుల జాతీయ దినోత్సవాన్ని పద్మశాలి సంఘం పారకాల పట్టణ అధ్యక్షుడు బసాని దయాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.పి.రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడుతూ ప్రతి తినోత్సవంలాగానే ఈ సంవత్సరం కూడా కార్మికులను సన్మానించడం సంతోషదాయకనమన్నారు. అంతే కాకుండా శిథిలమై చేనేత సంఘాలను గుర్తించి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన నిధుల నుండి పరకాలకు రూ. 2.50లక్షలు వెల్లంపల్లి సంఘానికి రూ.ఐదు లక్షల మంజూరు చేయాలని కోరారు. కుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ ఆలయ నిర్మాణంపై ప్రారంభవుతుందన్నారు. కిడి పద్మశాలి కులస్తులందరు ఐక్యంగా ఉండి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలన్నారు. స్థానిక పద్మశాలి భవనంలో జరిగిన సమావేశానికి ముందు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం ప్రారంభించారు. ఈ సమావేశంలో కందకట్ల రాజు, పల్నాటి సత్యనారాయణ, మార్త బిక్షపతి, మెండు రవీందర్, చిదురాల దేవేందర్, శ్రీనివాస్, రాజయ్య, ధనంజయ్, దాసరి పద్మ, దార్న నారాయణదాసు, మేరుగు శ్రీనివాస్, పల్నాటి సతీష్, దుంపేటి నాగరాజు, పొరల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసమే వికలాంగులకు 4016 రూపాయల పెన్షన్

**-రాష్ట్ర అధ్యక్షుడు గిద్దే రాజేష్**



రాయపర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఓట్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం 4016 రూపాయల పెన్షన్ ఇస్తున్నామని సీఎం కేసీఆర్ గొప్పలు చెబుతున్నారని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దే రాజేష్ అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో సోమవారం సంఘం మండల నూతన అధ్యక్షుడు ఇస్లావత్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమైన ఏకైక సామాజిక వర్గం ఒక్క వికలాంగుల సామాజిక వర్గమేనని అన్నారు.దేశంలో అణచివేతకు గురవుతూ అవమానాలను ఎదుర్కొంటున్న వికలాంగుల సామాజిక వర్గం సమస్యలపై చట్టసభలో మాట్లాడే నాయకుడే కరువైయాడని అన్నారు.రాజ్యాధికారానికి దూరమైన వికలాంగుల సామాజిక వర్గానికి రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తన పోరాటాన్ని కొనసాగిస్తుందని చట్టసభల్లో వికలాంగుల రాజ్యాధికార సాధనకై రాయపర్తి వేదిక నుంచే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలపై యుద్ధభేరి మోగిస్తున్నామని తెలిపారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోపు వికలాంగుల రాజకీయ రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వని రాజకీయ పార్టీలపై చూపిస్తామని అన్నారు.వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ కోరిక మేకకు రాష్ట్ర కమిటీ ఆదేశిస్తే తాను వర్ధన్నపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల బతుకులు దయనీయంగా తయారయ్యాయని బడ్జెట్ పెరిగిన ప్రతిసారి వికలాంగుల పింఛన్లు పెంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయుండా వికలాంగుల జీవితాలతో చెలగాటం ఆడిందని ఎన్నికల సమీపిస్తుండడంతో వికలాంగుల ఓట్లను దండుకునేందుకు వికలాంగుల పింఛన్ 4016లకు పెంచామని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతున్నారని వికలాంగుల పెన్షన్ కంటే ముఖ్యమంత్రి ఆస్తులు వేగంగా పెరిగాయనీ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కొల్లూరి ఈదయ్య బాబు, నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుమతి పాల్గొన్నారు.




## తెలంగాణలో క్రీడలకు అధిక ప్రాధాన్యత

**- కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్**




ప్రభాతవార్త- హన్మకొండ: తెలంగాణలో క్రీడలకు అధిక ప్రాధాన్యం కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందరాజ్‌యాదవ్ అన్నారు. తెలంగాణలో క్రీడలకు అధిక ప్రాధానం, గ్రామస్థాయి నుంచి క్రీడాకారుల ప్రోత్సాహానికి గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు, విద్యార్థుల్లో క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని, క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు పేరు తీసుకురావాలి. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంతో తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుంది. హనుమకొండలోని జీఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన సోమవారం తెలంగాణ స్టేట్ లెవల్ సెకండ్ జావలిస్త్రో 100 మీటర్స్ 400 మీటర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ మీట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, యుగేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చంద్రమోహన్‌గౌడ్, మహీదర్, సమ్మయ్య, మనోజ్, కోచ్‌లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గత ఎన్నికల హామీలను అమలు చేయాలి

**-ఎంసిపిఐ(యు) నాయకులు అరుణ్ నాయక్ డిమాండ్**



రాయపర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త
బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎంసిపిఐ(యు),తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు గుగులోతు అరుణ్ నాయక్ డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు సమస్యలతో కూడిన వినతిప్రతాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 9 సంవత్సరాలు పూర్తి అయిన తెలంగాణ సమాజం ఆశించిన విధంగా సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు.గత ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలు సైతం అమలుకు నోచుకోకపోవడం శోచనీయం అన్నారు. ఈ క్రమంలో వివిధ తరగతుల ప్రజానీకం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు,తగ్గిన ఉపాధి అందుబాటులో లేని విద్య,వైద్యాలతో అనేక అవస్థలు పడుతున్నారని,ఆందోళన వ్యక్తం చేశారు.దీనికి తోడు ప్రకృతి సైతం అధిక వర్షాలతో ఇబ్బందులు గురి చేస్తున్నది.ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి తెలంగాణ ప్రజానీకాన్ని ఆదుకోవాలని అన్నారు.ఎన్నికలు హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంద రవి, సుల్తాన్ సారయ్య, తానికొండ రంగారావు, బాదావత్ సురేష్, ఉడుత గణేష్, సాంబరాజు, మంద బాబు, ఉడుత అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో విద్యార్థి సంఘాలను రానివ్వద్దంటూ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి



ప్రభాతవార్త- హన్మకొండ: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలోకి విద్యార్థి సంఘాలు, మీడీయాని రానివ్వద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హానుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు రాజుగౌడ్, బాను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో కార్మికులు,ఉద్యోగుల సంబరాలు

**-స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు**

**జరుపుకున్న ఆర్టీసీ కార్మికులు,ఉద్యోగులు**



**నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ఎంతో ఉత్కంఠతో ఎదురు చూసిన గవర్నర్ తమిళసై ఆమోదముద్ర వేసిన ఆర్టీసీ ప్రభుత్వం లో విలీనం చేసిన బిల్లును శాసనసభ ఆమోదించడం పట్ల నర్సంపేట డిపో కార్మికులు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం నర్సంపేట డిపో మేనేజర్ విజయమాధురికి స్వీట్లు తినిపించి ఆమె ద్వారా సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం లో ఆర్టీసీని కలపాలని ఏండ్ల తరబడి చేస్తున్న ఆర్టీసీ కార్మికుల పోరాటం సీఎం కేసీఆర్‌తో సాధ్యం అయిందని తెలిపారు.ఆర్టీసీ కార్మిక నాయకుడు కేతిరి అశోక్ రెడ్డి తెలిపారు.43 వేల ఆర్టీసీ కుటుంబాల జీవితాలలో వెలుగు నింపే చారిత్రకమైన నిర్ణయం తీసుకోవడం హర్షనీయ మని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్‌కు జీవితాంతం ఋణపడి ఉంటామని ఈ సందర్భంగా పలువురు ఆర్టీసీ కార్మికులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. డిపో సూపరింటెం డెంట్ రాజబాబు, కార్మికులు బొమ్మినేని మహేందర్ రెడ్డి, వేముల రవి, తోటకూరి వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, జీకే స్వామి, ఎస్‌కే హైమద్, హరిప్రసాద్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, గ్యారేజ్ సిబ్బంది పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై దాడిని ఖండించండి




**నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై దాడిని ఖండించండి,అక్రమ ముందస్తు అరెస్టులకు భయపడేది లేదని ఎస్ఎఫ్ఐ నర్సంపేట పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు.సోమవారం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా గత మూడేళ్ల నుండి స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్‌లు విడుదల చేయలేదు. అదేవిధంగా అసెంబ్లీలో జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాలలో నూతన విద్యా విధానం 2020 అమలు చేయకూడదని ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు.దానిలో భాగంగానే అసెంబ్లీ ముట్టడి చేపడుతుండగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై పోలీసులు అత్యాత్సాహంతో దాడి చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది.అదేవిధంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముంస్తు అరెస్టులు చేశారు.ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఇన్ని సమస్యలపై ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడుతుంటే దౌర్జన్యంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై దాడి చేయడం మరియు అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నర్సంపేట పట్టణ అధ్యక్షులు మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, తరుణ్, నితిన్, వంశీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షునిపై హత్యాయత్నం



**చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

కాంగ్రెస్ అధ్యక్షునిపై హత్యాయత్నం జరిగిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో సోమవారం నెలకొంది. స్థానికులు బాదితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిప్ప ఈశ్వర్‌కు ఇదే గ్రామానికి చెందిన క్రరె రవికి మధ్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. దీనిపై ఈ నెల 6న పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేశారన్నారు. ఇందులో కాంగ్రెస్ గ్రామ పార్టీ అద్యక్షులు జినుకల కనుకమల్లు ఈశ్వర్ తరుపున పంచాయతీ పెద్దగా వ్యవహరించారన్నారు. ఈ క్రమంలో క్రరె రవి అనే వ్యక్తిపై పంచాయతీ చేసేవాడివా అంటు మనసులో పెట్టుకున్నాడన్నారు. ఇంతేగాక గతంలో సైతం క్రరె రవి, కనకమల్లుల మధ్యలో పలు గొడవలు జరిగాయన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల విషయంలో సైతం గొడవలు జరిగాయన్నారు. ఈ క్రమంలో పాత గొడవలు పంచాయతీ వ్యవహారం బట్టి వాటిలో క్రరె రవి ఆదివారం అర్ధరాత్రి ఇంటి మీదకు వెళ్లి దాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడిలో కనకమల్లుతో పాటు అతని భార్యకు గాయాలయ్యాయన్నారు. కాగా బాదితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## గత ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి



**నర్సంపేట ఆగస్టు 7, ప్రభాతవార్త**

గత ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని నర్సంపేట తాసీల్ధార్ కార్యాలయం ముందు ఎం సిపిఐ(యు) ప్రజా సంఘాలు ఆందోళన చేశారు.సోమవారం నర్సంపేట తాసీల్ధార్ కార్యాలయం ముందు సిపిఐ,తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్ధార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు.అనంతరం ఏం సిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,ఏసిపిఐయు జిల్లా అధ్యక్షులు ఎండి మాశుక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 9 సంవత్సరాలు పూర్తి అయిన తెలంగాణ సమాజం ఆశించిన విదంగా సమస్యలు పరిష్కరం కాలేదని అన్నారు. కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాసుక్, ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, విద్యార్థి సంఘం గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, రైతు సంఘం జిల్లా నాయకులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, మహిళా సంఘం నాయకురాలు అరుణ, పద్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్లకు కక్కుర్తిపడే నాయకులు ప్రతిపక్ష నాయకులు

**ఖానాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

నిజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన పక్కనపెట్టి కమీషన్లు ఇస్తేనే పనిచేసేవిధంగా ప్రతిపక్ష నాయకులు ఉండేవారని అందుకు భిన్నంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నాడని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకటరామనర్సయ్యలు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో సీఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా పాఖాల సరస్సులోకి గోదారి జలాలు రావడానికి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎనలేని కృషి చేశాడని ఒక పక్క సీఎం అంటుంటే ప్రతిపక్ష నాయకులు మాత్రం ఇది కనబడటం లేదని అన్నారు. పాఖాలకు గోదావరి జలాలు రావడంతో ఈ ప్రాంత రైతులు రెండు పంటలకు సరిపడా నీళ్లు అందుతాయని అన్నారు. పాఖాలకు గోదారి జలాలు తరళిస్తే పెద్ది కాళ్లు కడుగుతామని ప్రకటన చేసిన నాయకులు ఎటుపోయారని ప్రశ్నించారు. రాజకీయాల లబ్ధికోసం ఎన్నో ఏండ్లుశాసన సభ్యులుగా ఉన్నా నాయకులు మాత్రం ఇచ్చిన హామీలను ఎన్ని నెరవేర్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. పాఖాల సరస్సుకు గోదారి జలాల తరళింపు కోసం 36 కోట్ల అతి తక్కువ నిధులతో ప్రాజెక్టును పూర్తి చేసి పలువురి ప్రశంస అందుకున్న నాయకుడు పెద్దిసుదర్శన్‌రెడ్డి అన్నారు. ఒక్కసారి గెలిచిన ఎమ్మెల్యే అయినప్పటికి ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎంతో కృషి చేస్తున్న వ్యక్తి మన ఎమ్మెల్యే అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ వెంకటరెడ్డి, రైతుబందు జిల్లా కమిటి సభ్యులు బొప్పిడి పూర్ణ, సర్పంచ్‌లు ప్రవీణ్, ఐలయ్య, దాసరి రమేష్, ఉపేందర్‌రెడ్డి, మౌలాన, సుధాకర్, బూక్య వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## పాపయ్యపేట సర్పంచ్ భర్త ఆత్మహత్య



**చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

గ్రామ సర్పంచ్ భర్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సోమవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ సర్పంచ్ ఉప్పరి లక్ష్మి భర్త వెంకన్న(54) గత కొంత కాలంగా అప్పుల బాదతో వేదిస్తున్నాయన్నారు. సర్పంచ్‌గా ఎన్నిక కాక ముందు, ఎన్నిక అయ్యాక సుమారు 50లక్షల దాక ఉన్నాయన్నారు. చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపానికి లోనయ్యాడన్నారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం గడ్డిమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడన్నారు. వెంటనే వరంగల్‌లోని ఎంజిఎంకు తరళించగా ఆరోగ్యం విషమించి చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా మృతుని భార్య, గ్రామ సర్పంచ్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

**వైద్యుడిగా వెంకన్న సేవలు మరువలేనివి..**

ప్రత్యక్ష రాజకీయాలు రాకముందు వెంకన్న గ్రామంలో గ్రామీణ వైద్యుడిగా పనిచేశాడన్నారు. తన యొక్క నైపుణ్యంతో గ్రామంలోని ఆసుపత్రిని ఏర్పాటు చేసి పాపయ్యపేటతో పరిసర గ్రామాలు, తండాల్లో పేదలకు వైద్య సేవలు అందించాడన్నారు. వైద్యుడిగానే ఎంతో మందికి సుపరిచితుడన్నారు. అలాంటి వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చినప్పటికి మరోపక్క వైద్యుడిగా కొనసాగాడన్నారు. అలాంటివ్యక్తి ఇలా ఆత్మ హత్య చేసుకోవడంతో స్థానికులు ద్రిగ్భాంతిని వ్యక్తం చేయగా గ్రామంలో విశాద చాయలు అలుముకున్నాయి.

## ప్రజాయుద్ధ నౌకకు ఘన నివాళ్లు



**నల్లబెల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ప్రజాయుద్ద నౌక గద్దర్‌కు వివిధ సంఘాల నాయకులు, మండల కేంద్రంలోని సోమవారం ఘన నివాళి అర్పించారు. గద్దర్ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన సంతాప సూచికగా గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుద పోరాటంలో అలుపెరగని ఉద్యమం చేయడంతో పాటు నక్సల్ బరి దారిని ఎంచుకొని ప్రజా సమస్యలను అరికట్టేందుకు అనేక ఉద్యమాలు చేసిన మహనీయుడు గద్దర్ అని వారు పేర్కొన్నారు. ప్రజా నాట్యమండలిని ఏర్పాటు చేసి తన గళంతో ప్రజలను చైతన్య పరిచాడని వారు గుర్తు చేశారు. ఆ మహానుభావుని ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సమ్మయ్య, కడియాల మనోహర్, వీర్ల రవి, కోల లింగయ్య, నారాయణస్వామి, కోర్నెల్, తడుక అశోక్‌గౌడ్, రాజబాబు, నాగెల్లి శ్రీను, రామ్మోహనచారి, దామ సాంబయ్య, చింతకింది పరందాములు, ఆకుల సాంబరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పంచాయతీ సిబ్బంది రాస్తారోకో



**నల్లబెల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త**

తన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ సిబ్బంది సోమవారం మండలంలోని శనిగరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎండి.యాకుబ్‌పాషా మాట్లాడుతూ గత 33 రోజులుగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేస్తున్నప్పటికి పంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాదాకరమన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పోంలో ఆందోళన కార్యక్రమాన్ని ఉద్రుతం చేస్తామ న్నారు. అనంతరం సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పంచాయతీ సిబ్బందితో మాట్లాడి శాంతింప చేశారు. మంలో పడాల రాజా, పులి చక్రపాణి, గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా
# సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

**లేనట్లయితే ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మె**

**ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**

**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :**
సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనట్లయితే ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. ఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని జిల్లా కలెక్టరేట్



ఎదుట సెకండ్ ఏఎన్ఎంలు సోమవారం ధర్నా నిర్వహించారు. గ్రీవెన్స్‌లో వ్యక్తిగతంగా ఆర్డర్ కాపీలతో వినతి పత్రాలు అందించడం జరిగింది. అనంతరం డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్, తెలంగాణ రాష్ట్ర ఎన్‌హెచ్ఎం, సెకండ్ ఏఎన్ఎంల యూనియన్ జిల్లా అధ్యక్షులు పాయం సరోజన, ప్రధాన కార్యదర్శి కోడి సుజాతలె మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎంలు సేవలందిస్తున్నారని, ఇప్పటి వరకు రెగ్యులర్ చేయక ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. గతంలో కంటే వేయిటేజ్ మార్కులు తగ్గించారని 50 ఏళ్ల వయస్సు దాటిన వారు చాలా మంది ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి, సుజాత, శకుంతల, లలిత, లక్ష్మి, అనురాధ, వెంకటరమణ, సులోచన, వజ్ర, సునీత, సూర్యకాంతం, సునీత, మంగ, లలిత, కన్యాకుమారి, రాజ్యలక్ష్మి, సుమలత, పుణ్యవతి, సమ్మక్క, పుష్పలత, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ తోనే మాదిగ ఉద్యోగుల భవిష్యత్తు

**మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా ఇంచార్జీ రాజుమాదిగ**

**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :**
ఎమార్పీఎస్ పోరాటాలతోనే మాదిగ ఉద్యోగుల భవిష్యత్ సాధ్యమైందని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా ఇంచార్జీ రాజు మాదిగ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎంఈఎఫ్ జిల్లా సమన్వయకర్త నెమలి నర్సయ్య మాదిగ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మంద రాజు మాదిగ



మాట్లాడుతూ కులాలలో వర్గీకరణతోనే 59 కులాలను అన్ని రంగాలలో సామాజిక న్యాయం అమలవుతుందని తెలిపారు. మాదిగ ఉద్యోగుల ఉజ్వల భవిష్యత్తు సంక్షేమ భవిష్యత్తు, విద్యా భవిష్యత్తు, ఉద్యోగ భవిష్యత్తు ఎమ్మార్పీఎస్ పోరాటంతోనే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ రిజర్వేషన్ సాధించిన చరిత్ర మందకృష్ణ మాదిగకు దక్కుతుందని, అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కాపాడిన పేరు కూడా ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ నెల చివరి వారంలో 30 లక్షల మందితో మాదిగల విశ్వరూప మహాసభ జరుగబోతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ మాదిగ, ములుగు జిల్లా రెవెన్యూ పీఆర్ డిపార్ట్‌మెంట్ జిల్లా ఇంచార్జీ బల్గూరు సూరయ్య నాయకులు బొమ్మకంటి వినోద మాదిగ, లంజపల్లి రాము మాదిగ, బొచ్చు శ్రీనివాస్ మాదగ, కరుణాకర్ మాదిగ, కనకం దేవదాసు, డా. కోరిక శామల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచ్



**వెంకటాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త :**
తెంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్ సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, మొక్కలతో పర్యావరణం పరిరక్షణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్, ఉపధ్యాయులు అంబేద్కర్, మహేష్, వేణుగోపాల్, ప్రవీణ, రికార్డు అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొనా న్నరు.

## సరైనోడికి సరైన అవార్డు

**సముద్రాలకు వ్యాఖ్యాన వైభవ రత్నాకర అవార్డు**

**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సముద్రాల శ్రీనివాసాచార్యులకు హైదరాబాద్ లోని హరిహర కళా భవన్‌లో లలిత కళా సమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ వ్యాఖ్యాన వైభవ రత్నాకర అవార్డు అందించి గౌరవించింది. ఈ మేరకు ఎస్టీయు సంఘం జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం డా. శ్రీనివాసాచార్యులును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండారు జగదీశ్, ప్రధానోపాధ్యాయులు ఠాకూర్ మంజుల, ఉపాధ్యాయులు కవిత, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం ఎంపికలో మొదటి ప్రాధాన్యత వరద బాధితులకు కల్పించాలి

**పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య**



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 07,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో మొదటి ప్రాధాన్యతను ఇటీవల భారీ వర్షాలు, వరదలకు సర్వం కోల్పోయిన బాధితులకు ఇవ్వాలని పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి, మల్యాల, దొడ్ల, ఎలిశెట్టిపల్లి, చల్పాక, బానాజి బంధం, వీరాపురం, గుర్రాల బావి, బూటారం గ్రామాలలో వదరల వల్ల 250 నివాస గృహాలు నేలమట్ట మయ్యాయని, వరద భీభత్సంతో 9 మంది ప్రాణాలు కోల్పోయాయరని ఆయా గ్రామాలలోని బాధితులను అ ధికారులు గుర్తించి గృహ లక్ష్మి ప్రధకంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి కలెక్టర్ ప్రత్యేక చొరవతో అందజేయాలని కోరారు.

## ఎస్‌డిసిని సన్మానించిన పెసా కో ఆర్డినేటర్

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 07,ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం ఐటిడిఏ ఎస్‌డీసీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్ వెంకన్నను పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ సోమవారం మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఐటిడిఏ పరిధి లోని గిరిజన గూడెంలలో , తండాలలో నెలకొని ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. గిరిజన సంక్షేమశాఖ హైదరాబాదు రూపొందించిన గిరిజన చట్టాలకు సంబంధించిన పుస్తకాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ దేశిరామ్, ఎస్‌డిసి డీటి అనీల్, ఆర్ఐ సునీల్, జీసిసి డైరెక్టర్ పురుషోత్తం, తుడుం దెబ్బ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.






## సిఎం కేసిఆర్‌ను కలిసిన జడ్పీ చైర్మన్

**పలు సమస్యలపై సిఎంకు వినతి**



**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :**
ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి సిఎం కేసిఆర్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చాలా మంది రైతులు, ప్రజలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వరద బాధిత ప్రాంతాల గురించి వినతి పత్రం రూపంలో అందజేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రులు దయాకర్ రావుకు, సత్యవతి రాథోడ్‌లకు బడే నాగజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

## డీఈఓను సన్మానించిన టిపిటిఎఫ్



**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :**
ఇటీవల ఢిల్లీలో జరిగిన నూతన జాతీయ విద్యావిధానం 2023 మీద జూలై 29, 30 తేదీలలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొన్న సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి హాజరైన ఏకైక ములుగు డీఈఓను టిపిటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం కార్యక్రమానికి ములుగు డీఈఓ పాల్గొనడం ములుగు జిల్లాకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి. శ్యాం సుందర్, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి జయరాం నాగరాజు, ములుగు మండల అధ్యక్షులు వైనాల స్వామి, ఉపాధ్యక్షులు కొత్తపల్లి కేదారి, రతన్ పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేస్తేనే ఫలితాలు

**ఎంపీపీ చెరుకూరి సతీష్‌కుమార్**

**వెంకటాపురం(నూగూరు),ఆగస్టు07,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్దాని అర్అండ్‌బి అతిథి నివాసం అవరణలో బిజేపి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్రగిరిజన మోర్చా ఉపాద్యక్షుడు,ఎంపీపీ చెరుకూరి సతీష్‌కుమార్ హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటి నుండి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచయాలని గ్రామ స్దాయిలో కష్టపడి పనిచేస్తేనే మంచిఫలితాలు సాధించవచ్చు అని దీనికోసం శక్తికేంద్రం ఇన్‌చార్జ్‌లు,బూత్ అద్యక్షులు ప్రణాళికబద్దంగా పని చేయలన్నారు కేంద్రం నుండి అందే పధకాలను,నిధుల గురించా గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించాలని అలాగే రాష్ట్రప్రభుత్వం వైపల్యాలను నిధుల మల్లింపుపై ప్రజలకు అర్దం అయ్యే రీతీలో వివరించి వచ్చే ఎన్నికల్లో మండలంలో పార్టీకి మంచి ఫలితాల వచ్చేలా కృషి చేయాలని దిశనిర్దేం చేశారు ఈకార్యక్రమంలో జిల్లా మహిళ కార్యదర్శి జాడి లక్ష్మి,మహిళ అద్యక్షుకురాలు అంకాల దుర్గ,రామెళ్ళ లక్ష్మిశేఖర్, కార్యదర్శి లక్ష్మీపతి,సంకా హేమసుందర్,మట్టి రమేష్,శ్రీకిషన్,నవీన్,తోట సతీష్,గార అదినారయణ,బోట నవీన్ తదితరులు పాల్గోన్నారు.



జనగామ వార్త

# లయన్స్ ఆబాద్ సేవలు అభినందనీయం

ప్రభాతవార్త, ఆగస్టు 07, జనగామ:



గత పది సంవత్సరాలుగా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని విద్యార్థులకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సేవలు అభినందనీయమని పాఠశాల హెచ్ఎం దూడల రమేష్ కొనియాడారు. సోమవారం పాఠశాలలో లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వితరణ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం దూడల రమేష్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా క్లబ్ అధ్యక్షుడు భాష్యం రఘు, తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు హాజరయ్యారు. వారు రీజియన్ కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా రూ.6వేల విలువచేసే మైక్‌సెట్, విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వితరణ శీలి పబ్బ చంద్రశేఖర్ సేవా నిరతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాశికంటి శ్రీశైలం, ట్రెజరర్ వడిచర్ల ప్రవీణ్, పాఠశాల చైర్మన్ అశోక్‌గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం లయన్ పబ్బా చంద్రశేఖర్ తన పుట్టిన రోజు సందర్భంగా చంపక్ హిల్స్‌లోని ఎంసిహెచ్‌లో లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణకు ఆర్థిక సహాయం చేశారు. దీంతో కార్యక్రమ కోఆర్డినేటర్ లయన్ జైన రమేష్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబాద్ క్లబ్ సభ్యులతోపాటు సూర్య క్లబ్ సభ్యులు రవి నాయక్, శ్రీసాయి అధ్యక్షుడు అంబటి రాజయ్య, నల్లా యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతో పిల్లల ఆరోగ్యం మెరుగు


ప్రభాతవార్త, ఆగస్టు 07, జనగామ:



తల్లిపాలతో పిల్లల ఆరోగ్యం బాగుంటుందని గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన రజిత అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని మరిగడి గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించి అంగన్వాడి సెంటర్లో గర్భిణీ బాలింతలతో కలిసి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమని, బిడ్డ పుట్టిన గంట తర్వాత ముర్రు పాలు పట్టించడంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ రోగాల భారిన పడకుండా ఉండేందుకు తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎస్ సుజాత, ఈ యాకలక్ష్మి, జే విజయ, ఆశ వర్కర్లు కే లత, బి మల్లమ్మ, గర్భిణీ బాలింతలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్

ప్రభాతవార్త, ఆగస్టు 07, జనగామ:



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సోమవారం హైధరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సీఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణకు హరితహారం, ఇండ్ల స్థలాల పంపిణీ, గృహలక్ష్మి, జీవో ఎంఎస్ నెంబర్ 59, కారుణ్య నియామకాలు, బీసీ, మైనార్టీ బంధు పంపిణీ, దళిత బంధు, పోడు భూముల పట్టాల పంపిణీ, సీఎంఆర్, ఆయిల్‌ఫామ్, ఎరువులు, ఫర్టిలైజర్స్, వైకుంఠదామాలలో విద్యుత్ సౌకర్యాలు, తదితర అభివృద్ధి పనులపై, తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.

## ఎస్ఐగా ఎంపికైన సోనికి అభినందనల వెల్లువ

ప్రభాతవార్త, ఆగస్టు 07, బచ్చన్నపేట:



ఆదివారం టీఎస్ఎల్‌పీఆర్‌బీ విడుదల చేసిన తెలంగాణ ఎస్ఐ ఫలితాలలో మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కందుకూరు సోని ఎస్ఐగా ఎంపికయ్యారు. కొన్నె గ్రామంలోని నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన శంకరయ్య-బుచ్చమ్మ ఆరుగురి సంతానంలో సోని ఒకరు. చిన్నప్పటి నుండి సోని చదువులో చురుగ్గా ఉండేది. ఆమె హన్మకొండలో ఎస్ఐ పరీక్షకు ట్రైనింగ్ తీసుకుంది. రాత పరీక్షలో మంచి మార్కులు సాధించడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరికి ఎస్ఐ ఉద్యోగం రాగా వీరిలో కందుకూరు సోని ఒకరు. దీంతో ఆమెను కుటుంబ సభ్యులతోపాటు సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, లెంపీటీసీ మల్ల నర్సమ్మ, పీఏసీఎస్ డైరక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ సోనికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కొమ్మూరి

ప్రభాతవార్త, ఆగస్టు 07, జనగామ:



పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా గాయకులు గద్దర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ ప్రజా గాయకుడు, అందరికీ ఆప్తుడు, తెలంగాణ పాటకు ప్రపంచ వ్యాప్త కీర్తి తెచ్చిన ప్రజా వాగ్గేయకారుడు గద్దర్‌గా ప్రసిద్ది పొందిన గుమ్మడి విఠల్ మృతిచెందడం యావత్ తెలంగాణ ప్రజలకు దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన మరణం తెలంగాణ ప్రజలకు తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్‌రెడ్డి, నాయకులు సిద్దారెడ్డి, డాక్టర్ రాజమౌళి, శివరాజ్ యాదవ్, శ్రీనివాస్, సిద్దిరాములు, నర్సింగరావు, కౌన్సిలర్ విజయ్‌కుమార్, మండల నాయకులు నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం

ప్రభాతవార్త, ఆగస్టు 07, జనగామ:



తల్లిపాలు అమృతంతో సమానమని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి జయంతి అన్నారు. సోమవారం చంపక్‌హిల్స్‌లోని ఎంసీహెచ్‌లో గర్భిణులకు, బాలింతలకు తల్లిప్రాముఖ్యతపై వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట తర్వాత ముర్రు పాలు తాగించాలని దీంతో పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కాబట్టి మొదటి 6 నెలలు పిల్లలకు తల్లిపాలు మాత్రమే తాగించాలని అపుడే బిడ్డకు మేదస్సు అభివృద్ధి చెందుతుందన్నారు. తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, సూపర్‌వైజర్లు పూర్ణిమ, పుష్ప, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయ కర్తలు రాజశేఖర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, ఆగస్టు 07, జనగామ:



సీపీఎస్ రద్దు కోసం తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో ఈనెల 12న తలపెట్టిన ఛలో హైధరాబాద్ ప్రోగ్రాం విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణ మూర్తి కోరారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో నర్మెట, తరిగొప్పుల మండలాలలో ఛలో హైధరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల్లో, మండల రెవెన్యూ కార్యాలయాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఛలో హైధరాబాద్‌ను ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసుకొని పాత పెన్షన్‌ను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిసోజు లింగమూర్తి, గిన్నారపు బుచ్చన్న, జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, జిల్లా బాధ్యులు త్రిపాల్‌రెడ్డి, శ్రీశైలం, కృష్ణమూర్తి, బాలు, కుమారస్వామి, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు సన్మానం

ప్రభాతవార్త, ఆగస్టు 07, జనగామ:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వీవర్స్ కాలనీలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జి రామిని హరీష్ హాజరై మాట్లాడుతూ చేనేతలకు కావాల్సిన సామాగ్రిని ప్రభుత్వమే సబ్సిడీపై ఇవ్వాలన్నారు. సూరత్, బీవండి ప్రాంతాలకు ఎగుమతి, దిగుమతులను జనగామ కేంద్రంగా అందుబాటులో ఉంచాలన్నారు. చేతివృత్తి కార్మికులకు ఉపాధిహామీ పథకం అమలుచేయాలన్నారు. అనంతరం చేనేత కార్మికులు యెనగందుల బాలరాజు, గోపాల్, సత్తయ్య, రాజమౌళి, యాదగిరి, సత్తయ్య, లక్ష్మయ్య, విటోభ, సిద్దిరాములు, సత్యనారాయణ, అంబదాస్, గోపాల్, యాదగిరిలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి ఎల్లేష్, చీకట్ల నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీలపై వివక్ష చూపుతుంది

**పద్మశాలీలకు తక్షణమే పద్మశాలీ బంధు ప్రకటించాలి**

**రాష్ట్రంలోని పద్మశాలీలను ఓటర్లుగానే చూస్తుంది**


**సమిష్టి కృషితోనే రాజకీయ హక్కులను సాధించుకుంటాం**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ ఆగష్టు 07 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పద్మశాలీలపై వివక్ష చూపుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ జిల్లా పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు అన్నారు. సోమవారం జాతీయ పద్మశాలీ దినోత్సవం సందర్భంగా నగరంలోని కొత్తవాడలో వరంగల్ జిల్లా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుసుమ సతీష్ బాబు మగ్గానికి పూలమాలలు వేసి ఉత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ రాజకీయంగా అనిచివేతకు గురి చేస్తోందని అన్నారు. జనాబా ప్రాతిప్రథికంగా పద్మశాలీలకు 10ఎమ్మెల్యే, 3ఎంపి, 3ఎమ్మెల్సీలు కేటాయించాలని వార్డు సభ్యుల నుండి జడ్పిటిసి వరకు రాజకీయంగా హక్కులను సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. పద్మశాలీలను గుర్తించి జాతీయ దినోత్సవంగా ప్రకటించిన ఘనత దేశ ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందని అన్నారు. పద్మశాలీలు ఏకీకృతమై పార్టీలకు అతీతంగా చేయూతను అందించు కోవాల్సిన అవసరం ఉందని అప్పుడే రాజకీయంగా అన్నివర్గాలతో పోటీ పడగలమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు చిత్త శుద్ధి ఉంటే పద్మశాలీలకు తక్షణమే పద్మశాలీ బంధు ప్రకటించాలని దానికి బిఆర్ఎస్‌లో ఉన్న పద్మశాలీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం సంఘాన్ని పద్మశాలీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే నాయకులకు బుద్ధి చెప్పాలనీ పద్మశాలీలకోసం నిత్యం పద్మశాలీ క్షేత్రంలో ఉండే నాయకులను రానునన్న ఎన్నికల్లో అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం ఉందని అన్నారు, జిల్లా పద్మశాలీ కుల భాంధవ్యులు ఒక్కసారి ఆలోచించాలని పదవులను అడ్డుపెట్టుకుని పద్మశాలీల గొంతు నొక్కుతున్న నాయకుల భరతం పట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో మన ఓట్లు మనమే వేసుకుని గెలిపించుకుని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, వరంగల్ తూర్పు నియోజవర్గం నాయకులు వన్నాల వెంకటరమణ, జిల్లా కార్యదర్శి ముంగ్రాతి వెంకటేశ్వర్లు, ఐటి సెల్ జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, మాచర్ల ధీన్‌ధయాల్, చిలువేరు రాజేందర్, బైరీ మురళీకృష్ణ, బొద్దు రాకేశ్, వంగ్ల సంతోష్, ఆడెపు నగేశ్, కందకట్ల మల్లిఖార్జున్, ఆడెపు దేవేందర్, తుమ్మ రమేశ్, కారపూరి ఉమేశ్, మామిడాల చంద్రమౌళి, గుంటుక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాకవి గద్దర్ సంస్కరణ కార్యక్రమానికి హాజరైన రాజనాల



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని గోపాల స్వామి గుడి జంక్షన్ వద్ద జేబీ కల్చరల్ ఆర్ట్స్ జడల శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా యుద్ధనౌక, ప్రజాకవి, కీ.శే.గద్దర్ సంస్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్రపటానికి పూలమాల వేసి వారి త్యాగాలను స్మరించుకొని సంతాపం వ్యక్తపరిచి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి, ఈ కార్యక్రమంలో జడల హరిత, శివ, కళా రాజేశ్వరరావు, సిరబోయిన రాజు, విప్పనపల్లి, రవికుమార్, జనగం రాజు, జన్ను మాణిక్యం, మట్టెవాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యుద్ధనౌక గద్దర్‌కు నివాళులు



**కమలాపూర్ ఆగష్టు 07 ప్రభాతవార్త:** కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కమలాపూర్ బస్టాండ్ వద్ద ప్రజా గాయకుడు గద్దర్ మృతి సంతాపం ప్రకటించి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుండవు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని ఐలయ్య గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ గద్దర్ పాత్ర మరువలేనిదని తన గలంతో బడుగు బలహీన వర్గాలను ఎంతో చైతన్య పరచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్, సముద్రాల కృష్ణ, కంభంపాటి ప్రసాద్, వాసాల శ్రీనివాస్, మనుమాన్ ప్రసాద్, ఆకిన పెళ్ల బిక్షపతి, ప్రభాకర్ రెడ్డి, లింగయ్య, అబ్బర వేణి, అనిల్, కేన్నెర కృష్ణమూర్తి, కొండ తిరుపతి, రాంపెళ్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయం పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

**మామునూర్ ఆగష్టు 07 ప్రభాతవార్త:** ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ సత్య సాయి నగర్ లో నిర్మించిన శ్రీ పోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి అంబాల ఉదయ్ కిరణ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, పిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, సొసైటి డైరెక్టర్ ష్ణుమ్ముఖ రెడ్డిరైతు బంధు మండల కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, డివిజన్ యూత్ అధ్యక్షుడు జన్ను భరత్, డివిజన్ నాయకులు జోగిరెడ్డి, సారయ్య మరియు కార్యర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ, తహసీల్దార్ లను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు.





**కమలాపూర్ ఆగష్టు 07 ప్రభాతవార్త:** కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమలాపూర్ తహసిల్దార్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన మాధవి, కమలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సీమా పర్వీన్ లను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండవ్ చరణ్ పటేల్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, సమ్రాద్రాల కృష్ణ, కంభంపాటి ప్రసాద్, అక్కినపల్లి బిక్షపతి, ప్రభాకర్ రెడ్డి, హరిహర ప్రసాద్, లింగయ్య, అనిల్, కొండ తిరుపతి, అంజద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ జగత్ సింగ్ కు వెల్కమ్ చెప్పిన సిబ్బంది

**ఎల్కతుర్తి ఆగష్టు 07 ప్రభాతవార్త:** మండలానికి నూతన తహశీల్దారుగా జగత్ సింగ్ సోమవారం విధుల్లో చేరారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. తహశీల్దార్ జగత్ సింగ్ మాట్లాడుతూ రైతులకు న్యాయ పరంగ సేవలందిస్తానని అన్నారు. ఇంతకు ముందు మండలములో 2005లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు అంతరం హుజూరాబాద్ లో తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ అనం తరం ఎల్కతుర్తి కి రావడం విశేషం అని తాసిల్దార్ ఉద్యోగులు తెలిపారు. ఈ క్యాక్రమంలో డి.టిసునీత నెహ్రూ రమేష్ అర్ ఐ శ్రీధర్ సర్వే ర్ సునీత.ఎత్తర సిబ్బందిఉన్నారు.

## నగరంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కొత్తవాడలోని కొండాలక్ష్మణ్‌బాపూజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ చేనేత జేఏసీ నాయకులు కటకం విజయ్‌కుమార్‌లతో కలిసి చేనేత కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత జేఏసీ నాయకులు కటకం విజయ్‌కుమార్, యెలుగం మల్లయ్య, చైనేత కార్మికులు కట్ల స్వామి, ఆనందపు వెంకటయ్య, గుర్రం రాజమౌళి, ఆడెపు చంద్రమౌళి, గోంగూర నారాయణ, పాల్గొన్నారు.

## క్రైస్తవుల శాంతి ర్యాలీ

**ఐనవోలు,ఆగస్టు07,ప్రభాతవార్త**

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ కుటుంబాలపై హింసాత్మక సంఘటనలు, దుర్మార్గపు చర్యలకు నిరసనగా మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలోషిప్(ఐఎంపిఎఫ్) ఆధ్వర్యంలో క్రైస్తవులు సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులకు జరిగిన అన్యాయంపై తక్షణమే అక్కడి ప్రభుత్వం స్పందించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పాస్టర్లు డిమాండ్ చేశారు.ఆయా సెంటర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మణిపూర్‌లో క్రైస్తవులకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. శాంతి ర్యాలీని తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార క్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ప్రేమ్‌జిత్, ప్రెసిడెంట్ టి.మార్క్,వైస్ ప్రెసిడెంట్ బి.షడ్రక్, సెక్రటరీ ఎం.ఏలీయా, జాయింట్ సెక్రటరీ ఆరోగ్యం, ట్రెజరర్ కె.జక్కయ్య, పాస్టర్లు కంజర్ల భాస్కర్, స్టీవెన్, లాబాన్, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు అమృతం



*మరిపెడ, ఆగస్టు07, ప్రభాతవార్త*

తల్లిపాలే పుట్టిన బిడ్డకు అమృతం లాంటివని వాటి విలువను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మరిపెడ ఐసిడిఎస్ సిడిపివో శిరీష అన్నారు. సోమవారం మండలంలోని గాలివారిగూడెం గ్రామంలో అంగన్వాడి 1,2వ సెంటర్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ మహిళలకు స్త్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపివోతోపాటు సర్పంచ్ ఎడెల్లి రామయ్యలు హాజరై అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ.. తల్లిపాల ప్రయోజనాలపై గర్భిణీ స్త్రీలకు విస్త్రత ప్రచారం చేయాలన్నారు. భవిష్యత్తును నిర్ధేశించే ఆరోగ్యవంతమైన యువత తల్లిపాల ద్వారానే సాద్యమన్నారు. ప్రతి ఒక్కరు బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చే వరకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే తాపించాలని, బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వొచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ముఖ్యంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ఆశ, ఏఎన్‌ఎంలు అంగన్వాడి టీచర్స్ అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు రక్తహీనత నివారణ కొరకు పరీక్షలు చేయించుకోని రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం సూపర్‌వైజర్ శ్రీలత చేతుల మీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. పౌష్టిక ఆహార కిట్‌లను అందించారు. అంగన్వాడి సెంటర్ పిల్లలకు నూతన అక్షరాభ్యాసం చేశారు. అంగన్వాడిలు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శననను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాయిపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి సరిత, డాక్టర్ తరుణి, మురళీధర్, సిహెచ్ రాములమ్మ, అచ్చమ్మ, లలిత, స్వప్న, ఆశా కార్యకర్తలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు07, ప్రభాతవార్త*

జిల్లాకేంద్రంలోని ఒ ప్రైవేట్ కళాశాలకు చెందిన లెక్చరర్ విద్యార్థుల పట్ల అసభ్య పదజాలం ఉపయోగించాడని వెంటనే అతనితో పాటు సంబందిత కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ డిమాండ్ చేశాడు. సోమవారం వినతిపత్రాన్ని జిల్లా విద్యా శాఖ అధికారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలోని ప్రైవేట్



కళాశాలలు విద్యార్థుల వద్ద డిలీప్‌ఆప్షన్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులు ఒరిజినల్ టిసి, మెమో ఎక్కడ ఇస్తే అక్కడే విద్యార్థులకు అడ్మిషన్‌లు తీసుకోవాలని అన్నారు. తక్షణమే విద్యార్థులకు సంబందం లేకుండా అడ్మిషన్‌లు చేసిన ప్రైవేటన కళాశాల యొక్క అడ్మిషన్‌లను లాగిన్ నుండి తొలగించాలని డి మాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం పెద్ద ఎత్తున ఆందోళన లు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చరణ్, దిలీప్, రఘు, జగదీష్, సంతోష్, రంజిత్ పాల్గొన్నారు.

# 12న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

*ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 7*



ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం యుఎస్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యుఎస్‌పిఎస్ బోనకల్ స్టీరింగ్ కమిటీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చింది. బోనకల్ ఉన్నత పాఠశాలలో పోరాట కార్యక్రమాలకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప దోన్నతులు, బదిలీలు, నియమాకాలు పూర్తి చేయాలని, పిఆర్‌సి ప్రకటించి, మధ్యంతర, భృతి విడుదల చేయాలన్నారు. 317 బాధితుల సమస్యలు పరిష్కరించాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింప పచేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలన్నారు. ఆరోగ్యకార్డులను సమర్ధవంతంగా అమలు చేయాలని, ఆరోగ్యకార్డులను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పండిట్ , పిఇటీలకు పదోన్నతులు ఇవ్వాలని, పెండింగ్ కరువు భత్యాలను విడుదల చేయాలన్నారు.పెండింగ్ బిల్లులు విడుదల చేసి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. జీపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ రుణాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం ఈనెల 12న ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాత కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈకా ర్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ మండల బాధ్యులు గుగులోత్ రామకృష్ణ, బి.ప్రీతం, గోపాలరావు, నరినసంహారావు, రంగారావు, లక్ష్మి, వెంకన్న, శ్రీహరి, సత్యజిత్, యుటిఎఫ్ జిల్లా సభ్యులు సదాబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు లేని కుటుంబాలకు గృహలక్ష్మి అమలు చేయాలి

*ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు7*

రేషన్‌కార్డులేని కుటుంబాలకు గృహలక్ష్మి అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు న్నారు. మండల కేంద్రంలోని సోమవారం తహశీల్దార్ కార్యలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఒకే ఇంటిలో నేటికీ 10 మంది సభ్యులు ఉన్న కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయన్నారు. డబుల్ బెడ్ రూం ఇల్లు కలగానే మిగిలిపోయింనది, గృహ లక్ష్మి పథకం కూడా అదేమాదిరిగా మారిందన్నారు. రెండుసార్లు టీఆర్ఎస్ పార్టీ రెండుసార్లు ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసినా నేటికీ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. గృహలక్ష్మి పథకంలో అప్పటి ఉద్యమకారులైన యువత నేడు అనర్హులుగా మిగిలారన్నారు. గృహలక్ష్మి దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజులుమాత్రమే గడవు ఉండడం అంత్యంత బాధాకరమన్నారు.

## నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



*బయ్యారం, ఆగస్టు07, ప్రభాతవార్త*

నూతన విద్యావిధానాన్ని వెంటనే రద్దుచేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శాస్త్రీయ విద్యావిధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం విద్యను కాషాయికరణ చేస్తూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. అంతేగాకుండా శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలుచేసి అన్నివర్గాల ప్రజలకు సమాన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్, ప్రకాష్, రంజిత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



*కురవి, ఆగస్టు07, ప్రభాతవార్త*

గత 33రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ పొతుగంటి మల్లయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నవీన్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం పంచాయతీ కార్మికులతో కలసి రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అందుకే మేము రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. మావి గొంతెమ్మ కొర్కెలు కావని న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ రాస్తారోకోలో పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు మంజురఅలీ, రమేష్,సుగణ, కృష్ణ, మరియా తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటు



*కురవి, ఆగస్టు07, ప్రభాతవార్త*

ప్రజాకవి, గాయకుడు గద్దర్ మృతి ప్రగతిశీల సామాజిక ఉద్యమాలకు తీరనిలోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలసమితి ఆధ్వర్యంలో కర్ణం రాజన్న అధ్యక్షతన జరిగిన గద్దర్ సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తన విప్లవ గేయాలతో లక్షలాదిమంది ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేటట్టు చేయడంలో గద్దర్ కీలకపాత్ర పోషించాడన్నారు. ఆయన స్పూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొగుల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కన్నె వెంకన్న, బూర్గుల కృష్ణ, అప్పాల వెంకన్న, బాబు, కర్ణం సుజాత, ఏసుమని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలకు ఊపిరి పోసింది గద్దరన్న గళం

ప్రభాతవార్త, ఆగష్టు 07, స్టేషన్‌ఘనపూర్:




ఉద్యమాలకు ఊపిరి పోసింది గద్దరన్న గళమని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఎండీ రహ్మతుల్లా అన్నారు. సోమవారం బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు ఏఐఎస్ఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ తన గళంతో అనేక ఉద్యమాలకు ఊపిరిపోసి పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. ప్రభుత్వం గద్దర్ సేవలను గుర్తించి హైదరాబాద్‌లో గద్దర్ స్మారక స్థూపాన్ని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పృథ్వి, జగదీశ్, మండల అధ్యక్షుడు రాంబాబు, సీపీఐ మండల కార్యదర్శి రమేష్, మండల సహాయ కార్యదర్శి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## పాలకుర్తిలో క్రైస్తవుల శాంతియుత ర్యాలి

ప్రభాతవార్త, ఆగష్టు 07, పాలకుర్తి:



మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా జరుగుతున్న హింసను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆపాలని కోరుతూ మండల కేంద్రంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన క్రైస్తవులు శాంతియుత ర్యాలి నిర్వహించిన అనంతరం తహశిల్దార్ టి వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఈవీ థామస్ మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు, హింసకు కారణమైన అల్లరిమూకలను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులకు రక్షణ కల్పించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఆనందం, జాన్‌పాల్, రత్నపాల్, జాషువా, జాన్ వెస్లీ, నిరీక్షణరావు, యాకోబు, మోజేస్, గుమ్‌సింగ్, మోజెస్‌బాబు, సుదర్శన్, సుధాకర్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## పంచ ప్రాణ్ ఆఫ్ అమృత్ కాల్ పోటీలలో

### విజేతలుగా నిలిచిన సీజేఐటీ విద్యార్థులు

ప్రభాతవార్త, ఆగష్టు 07, జనగామ:



యశ్వంతాపూర్ గ్రామంలోని క్రీస్తుజ్యోతి కళాశాల విద్యార్థులు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పంచ ప్రాణ్ ఆఫ్ అమృత్ కాల్ అంశంతో వివిధ పోటీలకు హాజరుకాగా డెక్లమేషన్ కాంటెస్ట్‌లో టి జాన్ సుకీత్‌రెడ్డి ప్రథమస్థానంలో నిలవగా, యంగ్ ఆర్టిస్ట్ కాంటెస్ట్‌లో ప్రవల్లిక అనే విద్యార్థి ద్వితీయ స్థానంలో, మొబైల్ ఫోటోగ్రాఫీలో రోహిత తృతీయస్థానం, కల్చరల్ ఫెస్టివల్‌లో ఎం శివరామకృష్ణ ప్రథమస్థానంలో నిలిచారు. దీంతో వారిని కళాశాల ప్రిన్సిపల్ డా. యస్ చంద్రశేఖర్‌రెడ్డి, డైరక్టర్ డి విజయపాల్‌రెడ్డి అభినందించారు. వీరిలో శివరామకృష్ణ, జాన్ సుకీత్ రెడ్డిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఉరివేసుకొని రైతు ఆత్మహత్య

ప్రభాతవార్త, ఆగష్టు 07, చిల్పూర్:



మండలంలోని కిష్టాజిగూడెం గ్రామానికి చెందిన ముడిక వెంకటయ్య (55) అనే రైతు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రోజు వారీగా వెంకటయ్య బావి వద్దకు వెళ్లి తన వ్యవసాయ క్షేత్రంలో ఉరివేసుకున్నాడని, మృతునికి భార్య కళావతి, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వెంకటయ్య ఉరేసుకున్నాడని, కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేశామన్నారు.

## గీత కార్మికుల సమస్యల సాధన కోసం ఉద్యమించాలి

ప్రభాతవార్త, ఆగష్టు 07,జఫర్‌గడ్:



గీత కార్మికుల సమస్యల సాధన కోసం గీత కార్మికులు ఉద్యమించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతిని పురస్కరించుకొని సామాజిక చైతన్య యాత్రలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ కుల వృత్తిదారులకు ఇస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం గీత కార్మికులందరికీ ఇవ్వాలని, ద్విచక్ర వాహనాలు అందించాలని, జీవిత భీమా, హెల్త్ పాలసీలు అమలుచేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మెరుగు నరసింగం, నాయకులు సమ్మయ్య, చంద్రమౌళి, కొమురయ్య, ఎల్లగౌడ్, మెరుగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాస్తారోకో నిర్వహించిన జీపీ కార్మికులు

ప్రభాతవార్త, ఆగష్టు 07, స్టేషన్‌ఘనపూర్:

గ్రామ పంచాయితి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని స్థానిక గాంధీ విగ్రహం దగ్గర రాస్తారోకో నిర్వహించారు. సోమవారం జీపీ కార్మికుల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు భాస్కర్, సీఐటీయూ మండల కార్యదర్శి కొడెపాక యాకయ్యలు మాట్లాడుతూ అందరి సమస్యలు తీరుస్తున్న ప్రభుత్వం పారిశుధ్య పనులు చేసే కార్మికుల కనీసవేతనాలు అమలుచేయకపోవడం విచారకరమన్నారు. జీపీ కార్మికులను చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్, జఫర్‌గడ్ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాజు, జగన్నాథం, ఆనందం, రతన్‌సింగ్, రాజు, క్రాంతికుమార్, చిరంజీవి, కుమార్, వెంకన్న, అనిల్, వెంకటమ్మ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో గ్రామ పంచాయతి కార్మికుడు మృతి

ప్రభాతవార్త, ఆగష్టు 07, రఘునాథపల్లి:

గుండెపోటుతో గ్రామ పంచాయితి కార్మికుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలో వాటర్‌మెన్‌గా సేవలందిస్తున్న బైరపాక దశరథ సోమవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న గ్రామ పంచాయితి జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జేఏసీ నాయకులు ఉమ్మగోని రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తమను ఉద్యోగులుగా గుర్తిస్తుందో లేదోనని మనస్థాపంతో దశరథ మృతిచెందారని, వెంటనే రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా వారి కుటుంబానికి అందించాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితి సిబ్బంది కొయ్యడ బిక్షపతి, తుడి ప్రభాకర్, రాజయ్య, లాల్‌సింగ్, శీను, లింగం, లక్ష్మణ్, ఎల్లయ్య, లక్ష్మి, భారతి, యాదలక్ష్మి, సుజాత, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ చిత్రపటానికి ఘన నివాళులు

ప్రభాతవార్త, ఆగష్టు 07, రఘునాథపల్లి:



ప్రజాయుద్ధనౌక గద్దర్ అకాల మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరని దిగ్భ్రాంతికి గురి చేసిందని రఘునాథపల్లి ఉద్యమ కళాకారులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అండర్ బ్రిడ్జి వద్ద గద్దర్‌కు కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుడు, రళితరత్న నీలం భాస్కర్ మాట్లాడుతూ గద్దర్ తెలుగు రాష్ట్రాలలో పీడిత, దాడిత, అణగారిన వర్గాల ప్రజల విముక్తి కొరకు ఉద్యమ బాటపట్టి తన ఆటపాటలతో పోరాటం చేశారన్నారు. ఆయన ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేనున్నానంటూ ప్రజల పక్షాన ఉంటూ పాలకులను ప్రశ్నించేవారని కొనియాడారు. ప్రతి కళాకారులు ఆయనను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్పగురి హరినాథ్, రాసమల్ల మల్లేష్, కొడిదేటి శంకర్, రాజు, శ్రీనివాస్, చంద్రమౌళి, వాసు, మధు, శ్రీహరి, కుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## టేకేదారులకు జీవనభృతి హర్షనీయం

ప్రభాతవార్త, ఆగష్టు 07, బచ్చన్నపేట:



బీడీ కంపెనీ టేకే దారులకు జీవన భృతి ప్రకటించడం హర్షనీయమని బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం బీడీ కంపెనీ ఆఫీస్ ముందు టేకే దారుల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్క బిక్షపతి, శాడగొండ మాధవరెడ్డి, వెంగల్‌దాసు ఆంజనేయులు, రాములు, పిట్టల మల్లేశం, వెంకటేశం, బిక్షపతి, సత్యనారాయణ, నర్సింహులు, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, ఆగష్టు 07, జఫర్‌గడ్:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12న జిల్లాస్థాయిలో ధర్నా, ర్యాలీ నిర్వహించనున్నామని యూఎస్‌పీసీ జఫర్‌గడ్ నాయకులు కే రాజు, ఎ సురేష్‌లు అన్నారు. సోమవారం వారు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పీఆర్సీ కమిటీని నియామకం చేసి ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్‌పై ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం గణేష్‌రెడ్డి, బాల ప్రతాప్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, మధుకర్‌రావు, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

## సిపిఐ ఆద్వర్యంలో భారీ ధర్నా

*కోల్‌బెల్ట్, ఆగస్టు07, ప్రభాతవార్త*




గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో సీపీఐ ఆద్వర్యంలో సర్వే నెంబర్ 280లో పేద ప్రజలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని స్టానిక గణేష్ చౌక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా పేదవాడికి సొంత ఇల్లు లేని పరిస్థితిలో ఉన్నామని, బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వటంలో పూర్తిగా విఫలం అయినందున సీపీఐ ఆద్వర్యంలో గుడిసెలు వేసుకొని పోరాటాలు చేస్తున్నారని అన్నారు. సుమారు 3 వేల మంది నిరుపేదలకు సొంత ఇల్లు లేక వేలాది రూపాయలు కిరాయిలు కట్టలేక భగత్‌సింగ్ నగర్‌లో ఏడు మాసాల నుండి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నా పాలక ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. గుడిసె వాసులకు తక్షణమే పట్టాలు ఇవ్వని పక్షంలో వచ్చే ఎన్నికల్లో గుడిసె వాసులు బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పట్టాల విషయంలో స్థానిక ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి చొరవ చూపాలని లేని ఎడల పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. సీపీఐ నాయకులు క్యాతరాజు సతీష్, కొరిమి సుగుణ, నేరేళ్ల జోసఫ్, వేములు శ్రీకాంత్, పీక రవికాంత్, సాబీర్, తిరుపతి, యాకూబ్, మహేష్, ఆరబోయిన వెంకటేష్, రమేష్, వనిత, లావణ్య, సంధ్య, సాద మహేశ్వరి, లావణ్య, సుజాత, ప్రియాంక, స్వప్న, సుష్మిత పాల్గొన్నారు.

## ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శిగా రమేష్

*కోల్‌బెల్ట్, ఆగస్టు07, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కమిటీ కార్యదర్శిగా మోటపలుకుల రమేష్ ఏకగ్రీవంగా మరో మారు ఎన్నికయ్యాడు. ఈనెల 5,6 తేదీలలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ మహాసభలు జరిగాయి. 5వ తేదిన బహిరంగసభ, 6వ తేదిన 500 మందితో ప్రతినిధుల సభ నిర్వహించగా నూతన బ్రాంచీ కమిటీని ఎన్నుకున్నారు. మరో మారు మోటపలుకుల రమేష్‌ను బ్రాంచీ కార్యదర్శిగా ఎన్నుకోగా సహాయ కార్యదర్శులుగా జి శ్రీనివాస్, ఎం విజేందర్, 81 మంది నూతన కౌన్సిల్ మెంబర్‌లతో పాటు 29 మంది కార్యవర్గ సభ్యులను, 10 మంది ఆఫీస్ బేరర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బ్రాంచీ కార్యదర్శిగా ఎన్నికైన మోటపలుకుల రమేష్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల సాధన, పరిరక్షణ కోసం పనిచేస్తామని వెల్లడించారు. గని కార్మికులకు రావల్సిన బెనిఫిట్స్, ఇతర సదూపాయాలను కల్పించటం కోసం యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధిస్తామని, వచ్చే గుర్తింపు ఎన్నికల్లో ఏఐటియుసి విజయం సాధించి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## వరద బాధితులకు సహాయం

*కోల్‌భెల్ట్, ఆగస్టు07, ప్రభాతవార్త*



భూపాలపల్లి రెడ్డి గాండ్ల సంఘం ఆద్వర్యంలో వరద బాధితుల కుటుంబాలకు సోమవారం బియ్యం, బట్టలను పంపిణీ చేశారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామ బాధితులను పరామర్శించి సహాయం అందజేశారు. సంఘం అద్యక్షుడు ఆయిత కరుణారెడ్డి, నాయకులు సంతోషం పోచిరెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, కే సుధాకర్‌రెడ్డి, ఈ శంకర్‌రెడ్డి, సిహెచ్ తిరుపతిరెడ్డి, వి మహేశ్వర్‌రెడ్డి, బి లక్ష్మణ్‌రెడ్డి, జి కృష్ణారెడ్డి, టి లక్ష్మణ్‌రెడ్డి, పి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*ప్రభాతవార్త, ఆగష్టు 07, కొడకండ్ల:*

మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి సెంటర్, గ్రామ పంచాయితి నుండి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ జ్యోతి రవీంద్ర నాయక్, రాష్ట్ర ఈజీఎస్ డైరక్టర్ అందే యాకన్నలు హాజరై మాట్లాడుతూ శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల, అభివృద్ధికి తల్లిపాలు చాలా కీలకమని, నవజాతి శిశువులకు తల్లిపాలు ఉత్తమమైన ఆహారమన్నారు. ప్రతి బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సబ్ డివిజన్ సూపర్ వైజర్ పేరం సరళ, సర్పంచ్ పసునూరి మధుసూధన్, డాక్టర్లు, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి అమరేందర్‌రెడ్డి, ప్రాజెక్టు డైరక్టర్ ఎండీ మహమూదా బేగం, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ నసీర్, ఉప సర్పంచ్ రమేష్, అంగన్వాడి టీచర్లు, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.



## తపాల శాఖ ఆద్వర్వంలో జాతీయ జండాల విక్రయం

*కోల్‌బెల్ట్, ఆగస్టు07, ప్రభాతవార్త*

ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగ 2.0 కాంపెయిన్ పురస్కరించుకొని భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని తపాల కార్యాలయాల్లో జాతీయ జండాలను విక్రయించటం జరుగుతుందని భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. రూ. 25 విలువ చేసే 20 నుండి 30 అంగుళాలు కలిగిన జాతీయ జండాను భూపాలపల్లి పరిధిలోని అన్ని తపాల కార్యాలయాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. తపాల కార్యాలయంకు వెళ్లలేని వారు ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. ఎక్కువ మొత్తంలో జాతీయ జండాలు కావాల్సిన వారు సమీపంలోని తపాల కార్యాలయంను సంప్రదించాలని భూక్య విజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సబ్ పోస్ట్‌మాస్టర్ రవివర్మ, మోయిల్ ఓవర్సీస్ సు రేష్, నరేష్ పాల్గోన్నారు.

## భూపాలపల్లి జిల్లా జాగృతి పీఆర్‌వోగా అరుణ్

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాగృతి పీఆర్‌వోగా పట్టణానికి చెందిన గాజుల అరుణ్ ఎన్నికయ్యారు. గత కొని సంవత్సరాల నుండి జాగృతి బలోపేతానికి కృషి చేసినందుకు గాను తాను సేవలను గుర్తించి జిల్లా పీఆర్‌వోగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మాడ హరీష్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు అరుణ్‌కు సోమవారం నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో నియమించినందుకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారీ, ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్, రాజీవ్ సాగర్, కొరబోయిన విజయ్, ముఠా భిక్షపతి, టీజెఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పసుల చరణ్, జిల్లా అధ్యక్షులు మాడ హరీష్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

*ప్రభాతవార్త, ఆగష్టు 07, స్టేషన్‌ఘనపూర్:*

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని 3వ వార్డులో వార్డు సభ్యురాలు నీలం సుజాత సుధాకర్ ఆద్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ సురేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే రాజయ్య సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రూ.6లక్షల ఎస్ఎఫ్‌సీ నిధుల ద్వారా రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, గుర్రం రాజు, ఈవో సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీనివాస్, సాయిరెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జేసీని కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం



*భూపాలపల్లి, ఆగష్టు 7, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంయుక్త కలెక్టర్‌ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కే.సామ్యూల్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ఉద్యోగులు సమన్వయంతో పని చేసి జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది ఆంజనేయులు, ఏడి ఫిషరీస్ అవినాష్, డియస్‌డిఓ సునీత, యంపిడిఓలు డాక్టర్ అరుంధతి, సురేందర్‌లు పాల్గొన్నారు.

## పరకాలలో కాలనీలను చూడు!

### బుడిగ జంగాల కాలనీలో మొలుగూరి

*పరకాల, ఆగష్టు 7, ప్రభాతవార్త*

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి ఎమిటో చూడు కనిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి డిమాండ్ చేశారు. సోమవార పురపాలక సంఘం పరిధిలోని 6 కౌన్సిలర్ వార్డు బుడగ జంగాల కాలనీలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నేతలతో కలిసి పర్యటించారు. కాలనీలోని దీన పరిస్థితిని చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల సమయంలోనే తిరగాడని ప్రజలు వివరించగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన తర్వాత ఏడు ఎమ్మెల్యే తమ కాలనీ వైపు రాలేదని తెలిపారు. దాంతో పరకాల ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత అని అనుచరులతో చెప్పించుకొని సంబర పడుతున్నాడని ఎద్దేవా చేశారు. తన సమావేశాలకు డ్వాక్రా వమిళలు అనుచరులను రప్పించుకొని చప్పట్లు కొట్టించుకుంటున్నాడని దుయ్యబట్టారు. ప్రస్తుతం బుడిగ జంగాల కాలనీలో కవర్లు కప్పుకొని నివసిస్తున్నారని, పాములు, తేళ్ల భయంతో బిక్కు బిక్కు మంటున్నారని తెలిపారు. అలాగే పరకాలలోని లోతట్టు ప్రాంత కాలనీలలో సైతం అలాంటి దుర్భర పరిస్థితులే ఉన్నాయని అన్నారు. పరకాలలో లోతట్టు కాలనీలను పరిశీలించి స్పందించకుంటే ఆయా కాలనీల వాసులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గుఎరుప్రసాద్, బిజెపి కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాయారి, సంఘ పురుషోత్తం, దంచనాల సత్యనారాయణ, దుబాసి వెంకటస్వామి, ఆకుల రాంబాబు, సుంకరి సమ్మయ్య, లక్క సతీష్, బలభద్ర రాజు, బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దోమకాటుకు గురవుతున్న జిల్లాప్రజలు

-డెంగ్యూ,మలేరియా జ్వరాలతో ఆసుపత్రిపాలు -దోమలతో వణికిపోతున్న ప్రజలు
-మున్సిపాలిటిలో ఇంతవరకు దోమల ఫాగింగ్ జాడేలేదు-పంచాయతీ సిబ్బంది సమ్మెతో గ్రామాలు విలవిల

*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*

వర్షాకాల సీజన్ ప్రారంభమవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జిల్లా ప్రజలు దోమకాటుకు గురవుతున్నారు. ఈ దోమకాటుతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాదులతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మున్సిపాలిటిలో చెత్తచెదారం, బురుద, బొందలల్లో నీరు ఉండడం, సైడ్‌డ్రైనేజీ నిండి నీరు పైకి రావడంతో మట్టి విపరీతంగా పెరుకపోయింది. తద్వారా పందులు స్వైరవిహారం చేయడంతో దోమలు బెడత మరీ ఎక్కువైంది. దీంతో రాత్రి అయితే చాలు దోమాకాటుతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మున్సిపాలిటి కేంద్రంలో ఇంతవరకు ఎలాంటి దోమల నివారణకు ఫాగింగ్ చేసిన దాఖలాలే లేవు. అసలు మున్సిపాలిటి యంత్రాంగం ఏం చేస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత కొన్నిరోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుండడంతో గ్రామాల పరిస్థితి మరీ దయానియంగా మారిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. ఎక్కడి చెత్త అక్కడే పెరుకపోవడంతో దోమలు అధికంగా పెరిగి అవకాశం ఉందని వాటి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాత్రుల్లు సరిగా నిద్ర పోకుండా జాగారం చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ వ్యాదులు జ్వరం, దగ్గు, జలువు, గొంతునొప్పి, వాంతులు, విరోచనాలు వంటి వ్యాదుల బారిన పడుతున్నారని ఇంతా జరుగుతన్నా ప్రభుత్వం పట్టింపులేని దోరణిలో వ్యవహరిస్తుందని గ్రామస్థులు తీవ్రంగా ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. గ్రామాలల్లో ఇండ్లచుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా ఉండకపోవడం వలన దోమల బెడద ఎక్కువ అవుతుందని అంటున్నారు. త్రాగేనీరు వేడిచేసి చల్లార్చి త్రాగితే ఎలాంటి వ్యాదుల బారిన పడకుండా ఉండొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. వైద్యులు గ్రామాలల్లో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించి వ్యాదుల బారిన నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలల్లో దొమలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలకు దగ్గు, జ్వరం, జలుబు, అలసత్వం తదితర సమస్యలు తలెత్తితె వెంటనే వైదుల్యను సంప్రదించాలని వారు కోరారు. సైడ్‌డ్రైనేజీలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దోమల నుండి రక్షించుకోవాలంటే దొమతెర గాని, ఉనకతో పొగ ఏర్పాటు చేసుకోవాలని, జెట్ కాయిన్స్ తదితర వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా మున్సిపాలిటి కేంద్రంలో, గ్రామాలలో పెరుకపోయిన చెత్తను తొలగించి దొమల నిర్మాలణకై ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ చూపాలి

*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఒసిలోని కాన్ఫరెన్స్ హాల్లో గ్రీవెన్స్‌డే సందర్భంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు మండలం సీతానాగారంకు చెందిన చొప్పదండి రమ తన భర్త గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తూ విధి నిర్వహణలో ట్రాక్టర్‌పై నుండి కిందపడి చనిపోయాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తన భర్త ఉద్యోగం తనకు ఇప్పించాలని ఆమె కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డుకు చెందిన వేల్పుల సత్యనారాయణ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిందని తాము వృద్దులమని తగు న్యాయం చేయాలని దుస్స వెంకటలక్ష్మి విజ్ఞప్తి చేశారు. డి.ఎస్సి ద్వారా ఈసిఎఎన్ఎమ్‌లుగా 21 సంవత్సరాలుగా పిహెచ్‌సిలలో విదులు నిర్వహిస్తున్నామని



కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పరిగణిస్తున్నందున తగు న్యాయం చేకూర్చాలని కోరారు. అన్ని ధరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ - ఖమ్మం బస్సు సర్వీసు ప్రారంభం

*గార్ల, ఆగష్టు7 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ డిపో నుండి వయా గార్ల డోర్నకల్ అమ్మపాలెం మీదుగా ఖమ్మం పట్టణానికి బస్సు సౌకర్యంను ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ కోరారు. మహబూబాబాద్ డిపో ద్వారా గార్ల మీదుగా ఖమ్మం బస్సును సోమవారం డిపో మేనేజర్ జలగం విజయ్ సోమవారం ప్రారంభించగా గార్లకు చేరుకున్న బస్సును సర్పంచ్ బన్సిలాల్, ప్రముఖులు జితేందర్‌జైన్, బహుజన సాహిత్య వేధిక జిల్లా అద్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, పానుగంటి రాధాకృష్ణ, గిరిప్రసాద్, తదితరులు స్వాగతం పలికి డిపో సూపరిండెంట్ ఆఫ్ ట్రాఫిక్ అజీ ముద్దిన్, కండక్టర్ అశోక్, డ్రైవర్ దశరథ్,లకు పుష్పగుచ్చాలు అందించారు. స్వీట్లు పంచిపెట్టి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా డిపో ట్రాఫిక్ సూపరిండెంట్ అజీముద్దిన్ మాట్లాడుతు ఆర్టిసి బస్సు ద్వారా ప్రయాణం సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతామని అన్నారు. మహబూబాబాద్ నుండి బస్సులు బయలుదేరు సమయాలు ఉదయం6.30గం., 10.45, మద్యాహ్నం 3.15, బయలుదేరి గార్ల నుండి ఖమ్మంకు 7.10గం., 11.25గం., సాయంత్రం



4గం.లకు, తిరిగి గార్ల నుండి మహబూబా బాద్‌కు ఉదయం9.40గం., మద్యాహ్నం 2గం.లు, సాయంత్రం 6.30గం.లకు బస్సు సౌకర్యం కలదని తెలిపారు. బస్సు సదుపా యాన్ని ప్రజలు సక్రమంగా సద్విని యోగం చేసుకొని డిపోకు ఆదాయవచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాజ శేఖర్, నాగేశ్వరరావు, మేడెపల్లి దుర్గాప్ర సాద్, హరినాయక్, వొబిలిశెట్టి లక్ష్మీనర్సింహరావు, గాజుల కృష్ణ, మైసాఐలేష్, తదితరులున్నారు.

## 58,59జీవో కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*



మున్సిపాలిటి కేంద్రంలో వ్యవసాయానికి సేద్యం కాని భూములను కొనుగోలు చేసిన వారు నోటరీ కాగితాలపై వ్రాయించుకొని మీసేవా కేంద్రాలలో క్రమబద్ధీకరణకు ధరకాస్తు చేసుకోవాలని సోమవారం జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంబందిత డాక్యుమెంట్ నోటరీ డాక్యుమెంట్, లింక్‌డాక్యుమెంట్, ప్రాపర్టీ డాక్యుమెంట్, ఎలక్ట్రిసిటి బిల్లు, వాటర్ బిల్లులను సమర్పించి 125గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేయించుకోవచ్చని తెలిపారు. అలాగే 125గజాలకు పైగా ఉన్న స్థలాన్ని స్టాంప్‌డ్యూటీ క్రమంగా రెగ్యులరైజ్ చేయబడుతుందన్నారు. ప్రభుత్వ భూమి అయినట్లైతే ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి నిబందనల ప్రకారం 58,59 ప్రకారం క్రమంగా రెగ్యులర్ చేయబడుతుందని ప్రతి ఒక్కరు మీసేవాలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఇంకుడు గుంతలను సద్వినియోగం చేసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు07, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు ఇంకుడు గుంత లను ఏర్పా టు చే స ు కొ ని వాటిని సద్వి నియోగం చేసు కో వాలని ఎంపి డివో వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. సోమవారం అమనగల్ గ్రామంలో సెంట్రల్ బృందంతో కలసి ఇంకుడుగుంతలను, మరుగుదొండ్లను పరిశీలించారు. ప్రతి ఒక్కరు పర్యావరణానికి విఘాతం కలుగనీయకుండా ఇంట్లో మరుగుదొడ్డి, ఇంకుడుగుంతను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆయన వెంట డిఎల్‌పివో షర్ఫుద్దిన్, ఎంపివో హరిప్రసాద్, సర్పంచ్ పూజారి మంగమ్మ, కార్యదర్శి ఉపేందర్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## రాష్ట్ర అభివృద్ధే సిఎం కేసీఆర్ ధ్యేయం



*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే సిఎం కేసీఆర్ ప్రధాన ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని స్థానిక వివేకానంద సెంటర్ నుండి పూసపల్లి మెయిన్‌రోడ్డు వరకు రూ.5కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. సిఎం కేసీఆర్‌కు మహబూబాబాద్‌పై ప్రత్యేక ప్రేమ ఉందని అందుకే జిల్లాగా ప్రకటించి అభివృద్ధికై అనేక నిధులు కేటాయించారన్నారు. అందులో భాగంగానే టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల నుండి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం రోడ్డు విస్తరణ మార్కింగ్‌ను పరిశీలించి పనులు వేగంగా చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రజలందరు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, డోలి లింగుబాబు, మార్నేని రఘు, డౌలగర్ శంకర్, కర్పూరపు గోపి, మున్సిపల్ అధికారులు,కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనుష్ ప్రారంభం



*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*

మిషన్ ఇంద్రధనుష్ ప్రొగ్రాం నేటి నుండి ఈనెల 12వరకు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టరన బి.హరీష్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మొదటి విడుతగా ఈ నెల 12వరకు, రెండవ విడుతగా 11 నుండి 16వరకు, మూడవ విడుతగా 9నుండి 14వరకు మూడు విడుతలుగా ఈ కార్యక్రమం నిర్వహించ నున్న ట్లు పెర్కొన్నారు. జాతీయ వ్యాదినిరోధక టీకాల కార్యక్రమంలో టీకాలు వేయించుకొని ఐదేళ్లలోపు పిల్లలతోపాటు గర్భిణీలందరిని గుర్తించి టీకాలు వేయాలని, ఇప్పటి వరకు టీకాలు వేయించుకొని వారందరు కూడా ఈ మి షన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ రాజకుమార్,సుధీర్‌నాయక్ పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధికదిగుబడులు

*గార్ల, ఆగష్టు7 ప్రభాతవార్త:*

మిర్చి, ప్రధాన పంటలలో మేలైన యాజమాన్య పద్దతులను అవలం భించడం ద్వారా రైతులు అధికదిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. సీతంపేట గ్రామంలోని మిర్చినారుమడిని ఉద్యాన అధికారిఅరుణ్‌లతోకలిసిక్షేత్రస్థాయిలో సందర్శిం చి రైతులకు అవగాహన కల్పించారు మిర్చినారుమడిలో ఒకలీటరు నీటిలో 10గ్రా.ల 19:19:19, లేదా 3గ్రా.ల అగ్రోమిన్‌మ్యాక్స్ మందును పిచకారి చేయాలని దీంతో సూక్ష్మపోషక లోపనివారణే కాకుండా నారు ఏపుగా పెరుగుతుందన్నారు. 3గ్రా.లకోసైడ్ లేదా 2గ్రా.ల కాపర్ ఆక్సిక్లోరైడ్‌ను ఒకలీటరు నీటిలో కలిపి పిచకారి చేయడం వలన తెగుళ్ళను నివారించు కోవచ్చున్నారు. పచ్చిరొట్ట పంటలు వేసిన రైతులు భూమిని కలియదున్ని ఎకరాకు 2బస్తాల సూపర్‌పాస్ఫెట్‌ను చల్లుకోవాలని, వారం వ్యవధిలో జీవనియంత్రణ పద్దతులను ఉపయోగించు కోవాలని, ట్రైకోడెర్మా, సూడోమోనాస్, పాస్టోబ్యాక్టీరియాలను, ఎండిన పశువుల పెం టతో కలిపి వినియోగించడం వలన వేరుకుళ్ళు, కాండంకుళ్ళు, ఎండుతె గుళ్ళును సమర్ధవంతంగా అరికట్టవచ్చని, అచ్చుతోలుటకు ముందు 20కె.జీల జింకుసల్ఫేట్‌ను ఎకరాకు తప్పకుండా వాడాలని రైతులకు సూచించారు.

# కేసీఆర్ పాలనలో చేనేతకు గుర్తింపు

నెల్లికుదురు, ఆగష్టు 7, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తరువాతే చేనేత కార్మికులను ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత పరిశ్రమకు గుర్తింపు ఇచ్చి,చేనేత కార్మికులు తలెత్తుకునేలా గౌరవిస్తున్నారని మండల పోపా అధ్యక్షులు కొప్పు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.....ఆగష్టు 7న జాతీయ చేనేత కార్మికులు చేనేత దినోత్సవం జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు.2102 ఆగష్టు 7న దేశ రాజధాని డిల్లిలో చేనేత దినోత్సవ కార్యక్రమాలు జరిగాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆద్వర్యంలో చేనేత కార్మికులకు బీమ సౌకర్యం,చేనేత మిత్ర,పావల వడ్డికి రుణాలు,



నేతన్నలకు చేయూత,నూలు సబ్సిడి వంటి సౌకర్యాలను కల్పిస్తు చేనేతకు కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందన్నారు. ప్రభుత్వం మహబాద్ జిల్లాలో టెక్స్టైల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వమే ఉపాధ్యాయులకు ఇండ్ల ప్లాట్లు ఇప్పించాలి

చంద్రుగొండ, ఆగష్టు 7 - ప్రభాతవార్త:



పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం జిల్లాలో ఉపాధ్యాయులకు ప్లాట్లకు సేల్‌డీడ్‌లేనందువల్ల, రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం లేదని, ఇళ్ల కుట్టుకోవడానికి రుణాలు పొందే అవకాశం కూడా ఉండదని, ప్రభుత్వమే ఉపాధ్యాయులకు ఇండ్ల ప్లాట్లు ఇప్పించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు అన్నారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆరిఫ్, లక్ష్మణ్, హెచ్‌ఎం ఆనందరావు, బాజీర్, రాములు, జయకర్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా

**- ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

జూలూరుపాడు, ఆగష్టు 7 - ప్రభాతవార్త:

గత మూడేళ్లగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని, నూతన విద్యావిధానం 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, తక్షణమే గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వవద్దని, అర్ధరాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు.

## విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 7 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధకారమని, ఈ ఆత్మహత్య అసలు కారణాలను పోలీసులు క్షుణనంగా పరిశీలించి లోతైన దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. కాలేజీకి చెందిన వివేక్ సార్ వేదింపుల వల్ల ఈ విద్యార్థి చనిపోయాడని ప్రచారం జరుగుతుందని, తల్లిదండ్రులు కూడా తెలియజేశారని, పోలీసులు వివేక్ సార్‌ను వెంటనే అరెస్టు చేసి విచారణ నిర్వహించాలని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని , ఇలా కాలేజీ యాజమాన్యాల వేదింపులతో భవిష్యత్తులో ఏ విద్యార్థి ఆత్మహత్య చేసుకోకూడదని చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని తల్లిదండ్రులకు తీరమైన దుఃఖాన్ని మిగల్చకూడదని అన్నారు. విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు అడుగులు వేయాలని చెప్పారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో

జూలూరుపాడు, ఆగష్టు 7 - ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వామపక్ష రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా సోమవారం జూలూరుపాడులో రాస్తారోకో నిర్వహించారు. 33 రోజుల నుంచి కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన కురిసిన సందర్భంగా వివరించడం సరైంది కాదని దుయ్యబట్టారు. ఇపనటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల జేఏసీ జిల్లా కన్వీనర్ ఏదులాపురి గోపాలరావు, బానోత్ ధర్మ, వల్లమల చందర్రావు, చాంద్పఆషా, రాయలసిద్ధు, గార్లపాటి పవన్, బోడా అభిమిత్ర, గార్లపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ ఉజ్వల్ మహంత్‌కు ఒలంపియాడ్ స్టేట్ 7వ ర్యాంకు

**- బంగారు పతకం సాధించిన 'శారద' విద్యార్థి**

**- మరో ఇద్దరికి ఎక్సలెన్స్ అవార్డులు**

**- విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 7 - ప్రభాతవార్త:

విద్యార్థుల ప్రతిభను మెరుగుపర్చడంలో భాగంగా జాతీయ స్థాయిలో జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ టెస్టులో కొత్తగూడెం విద్యార్థి రాష్ట్ర 7వ ర్యాంకు సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కొత్తగూడెం పట్టణంలోని శ్రీ శారద విద్యాలయంలో 5వ తరగతి చదువుతున్న పండుగ ఉజ్వల్ మహంత్ గతేడాది జరిగిన 2022-23 ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ టెస్టులో పాల్గొని తన



ప్రతిభను కనపర్చారు. ఉజ్వల్ మహంత్ తన 4వ తరగతిలో జరిగిన ఒలంపియాడ్ గణితశాస్త్రం పరీక్షలో ఉత్తీర్ణులైన రాష్ట్ర 7వ ర్యాంకు సాధించి బంగారు పతకంతో పాటు రూ.700 రివార్డును కైవసం చేసుకున్నాడు. అదే విధంగా ఇదే పాఠశాలకు చెందిన మరో ఇద్దరు విద్యార్థులు కే.ధృవ కృష్ణ, కే.హరికృతిక్ రాజ్‌లు ఇదే పరీక్షలో ఎక్సలెన్స్ అవార్డులు సాధించారు. బంగారు పతకం సాధించిన ఉజ్వల్ మహంత్‌ను పాఠశాల హెడ్ మిస్ట్రెస్ శాలిని కుమారి సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు తమ నైపుణ్యతను చాటేందుకు ఇలాంటి ప్రతిభను వెలికి తీసే పరీక్షలు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఇండియన్ ట్యాలెంట్ ఒలంపియాడ్ టెస్టులో ప్రతిభను కనపర్చిన రివార్డులు, అవార్డుల సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో కూడా చదువులో పోటీతత్వంతో మరెన్నో ఉన్న శిఖరాలను విద్యార్థులు అదిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదా విద్యాలయం పాఠశాల సిబ్బంది బామర్ అజయ్ సింగ్, ఉబ్బిని శరత్ చంద్ర, ఉపాధ్యాయులు రాధ పాల్గొన్నారు. విద్యార్థి పండుగ ఉజ్వల్ మహంత్‌ను పాఠశాల కరస్పాండెంట్ జలగం రంగారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తొర్రూరు వార్త

## గుర్తుతెలియని వ్యక్తులు కలుపుమందు పిచికారీ

నర్సింహులపేట, ఆగష్టు 7, ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన రైతు గోడిశాల రమేష్ సాగుకోసం సిద్ధం చేసుకున్న మిరుపనారుపై గుర్తుతెలియని వ్యక్తులు కలుపుమందు పిచకారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాను 2 ఎకరాల భూమిలో మిర్చిపంటకోసం సుమారు రూ.50వేల విలువైన మిర్చి విత్తనాలను కొని నారుపోసుకుంటే గుర్తు తెలియని వ్యక్తులు కలుపుమందు పిచకారీ చేయడంతో చేతికందే నారు నష్టపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

తొర్రూరు,ఆగష్టు 07,ప్రభాతవార్త



గర్భిణీ మహిళలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ రావుల శోభ అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని 1వ వార్డులో ఉన్న అంగన్వాడి సెంటర్ లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోషక ఆహారం లోపంతో శిశు ఎదుగుదలలో లోపాలు వస్తాయని,విధిగా గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. డాక్టర్ మానస,అంగన్వాడి టీచర్లు టి.ప్రమీల,డి.వెంకటలక్ష్మి,ఆశా వర్కర్ సుభద్ర,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ

కొత్తగూడెం క్రైం, ఆగష్టు 7 - ప్రభాతవార్త:

ప్రతీ నెలా ఒకటో తేదీన జరగాల్సిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల జరగలేదు. కావున 8వ తేదీన మంగళవారం ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. జిల్లా ప్రజలు ఫోన్ చేసి తమ సమస్యలను తెలుసుకోవచ్చని కోరారు.

## గద్దర్ మృతికి ఎడవల్లి సంతాపం

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 7 - ప్రభాతవార్త:

ప్రముఖ గాయకుడు గద్దర్ మృతికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గద్దర్ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని, తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర చాలా కీలకం అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటా పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానం మా పోరు తెలంగాణ మా అనే పాటా యువతకు చైతన్యవంతం చేసిందని అన్నారు. రాయల శాంతయ్య, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కళ్లేపల్లి రాజు, శనగ లక్ష్మణ్, చారి, పాంచాల నాగభూషణం, వేలేటి వెంకటేశ్వర్లు, రాం నాయక్, ఫైజుద్దీన్‌లు పాల్గొన్నారు.

# పంచాయతి కార్మికుల రాస్తారోకో



**కేసము ద్రం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

తమకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతి ఉదో ్యగులు, కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా కేసముద్రం మండలంలో కూడా ఈ సమ్మె కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో పంచాయతి కార్మికులు రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జెఎసి, సిఐటియు, ఇఫ్టూ నాయకులు జల్లె జయరాజ్, శజవారపు శ్రీధర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వా ్యప్తంగా పంచాయతి కార్మికులు చేపట్టిన సమ్మె 33 రోజులకు చేరుకున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదన్నారు. చాలీ చాలని వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తున్న కార్మికులు తమకు కనీస వేతనాలు చెల్లించాలని చేస్తున్న విజ్ఞప్తులను పాలకులు పెడ చెవిన పెడుతున్నారన్నారు. సఫాయన్నా నీకు సలాం అని పొగుడుతున్న ప్రభుత్వం కడుపు మంటతో సమ్మె చేస్తున్న వారిని పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. స్వచ్ఛ భారత్ కింద కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణాకే ఎక్కువ అవార్డులు వచ్చాయని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు అందుకు కారణమైన కార్మికులను విస్మరిస్తున్నారన్నారు. పంచాయతి కార్మికుల సమ్మె వల్ల పల్లెల్లో పారిశుధ్యం పడకేసినప్పటికీ ప్రభుత్వం సమ్మె పట్ల స్పందించకుండా మొండి వైఖరి ప్రదరి ్శస్తున్నదన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పంచాయతి కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేసారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, జాటోతు బిచ్చ, జెఎసి మండల నాయకులు జాటోతు మంగీలాల్, వెంకటేశ్వర్లు, కనకలక్ష్మి, వెంకన్న, ఏసు, జ్యోతి, సోమక్క, యాకమ ్మ, భాస్కర్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త**

వివిధ కారణాల నేపథ్యంలో ఇటీవల మండ లంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్ యలను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం పరామర్శించారు. మండలంలోని మ(ర్రిమిట్ట శివారు తోట దస్రుతండాలో మూడు రోజుల క్రితం ట్రాక్టర్ బోల్తా పడి ఆ తండాకు చెందిన గణేష్ అనే యువకుడు మృతి చెందిగా తండాకు వెళ్లిన ఎమ్మెల్యే గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయమందిం చారు. అనంతరం పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఆరు రోజుల క్రితం



రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంతెన వెంకట్రాంనర్స య్య కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. బ్రాహ ్మణపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పింగిలి వెంకట్‌రెడ్డి కూడా ఇటీవల మృతి చెందగా ఆ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే తన పర్యటన సందర్భంగా స్థానిక జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం ఇంటి వద్ద పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం కింద లబ్ది పొందేందుకు అర్హులైన లబ్దిదారులను గుర్తించి ధరఖాస్తులు చేయించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కాసింతో పాటు ఆ పార్టీ నాయకులు ముక్కా లక్ష్మణ్‌రావు, పెసరి శివ, వెంకన్న, కటార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తనయుడు ప్రహ్లాద్ ఔదార్యం

**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రజల ప్రజాభిమానం ఉండాలని అలాగే ఎక్కడికి వెళ్ళినా ప్రజల దీవెనలు ఉంటేనే ఏ రాజకీయ నాయకుడు కానీ, అధికారులు కానీ ముందుకు ఎదగలుగుతారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్ అన్నారు. మేడారం పరిధిలోని ఊరట్టం, కొత్తూరు, కన్నెపెల్లి, రెడ్డిగూడెం, మేడారం కాలనీ ఏరియాల్లో పర్యటించారు. ముంపు బాధితులను కలుపుకుని పలు సమస్యలను విన్నారు. మీ తండ్రి మాజీ మంత్రి అజ్మీరా చందులాల్ తమ సమస్యలను పట్టించుకుని ప్రజల అభివృద్ధికి పాటుపడేదన్నారు. వరద కాలంలో తమ కష్టాలను ఆలకించి ప్రభుత్వం నుండి వచ్చే సహాయాన్ని తక్కువ సమయంలోనే అందే విధంగా కృషి చేసేదన్నారు. చందులాల్ తనయుడు అనగానే తమకు ఎంతో సంతోషం, పట్టలేని ఆనందం కలిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ మాట్లాడుతూ .. అందరి సహకారం తనకుంటే అదే కొండంత బలంగా భావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ అధ్యక్షులు బండారు చంద్రయ్య, మండల కో.ఆప్షన్ మెంబర్ దిలావర్‌ఖాన్, అధికారప్రతినిధి ఆలేటి మైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్‌హుస్సేన్, మరో సీనియర్



నాయకులు కల్లూరి లక్ష్మణ్, రఫిక్‌అహ్మద్, మైపాల్‌రెడ్డి, రంగు సత్యం, ములుగుకు చెందిన ఎంపీపీ శ్రీదేవి, సుదీర్‌కుమార్, మాజీ మండల అధ్యక్షులు కుటుంబరావు, మహేందర్, శ్రీనివాసరెడ్డి, నాగమల్లేశ్వరరావు, యలమంచి శ్రీనివాసరావు, రమేష్, రాజిబాబు, ఎంపీటీసీ భరత్, మంచోత్కులపల్లి ఎంపీటీసీ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెంలో తల్లిపాల వారోత్సవాలు

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద తల్లిపాల వారోత్స వాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఉపసర్పంచ్ దోమల మహేశ్వరరావు, అంగన్వాడీ టీచర్స్ ఇట్టం స్వరూప రాణి, గద్దల విజయ, కిన్నెర భాగ్య, ఆయాలు రాందేని రవణమ్మ, పిల్ల తల్లులు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పెంచాలి

**తాడ్వాయి ప్రభాతవార్త:**

తాడ్వాయి మండల కేంద్రంలో సోమవారం తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఆ సమావేశానికి ముఖ్యఅతిధిగా తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ విచ్చేసి గృహలక్ష్మి పథకం యొక్క దరఖాస్తు తేదీని పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనందున రహదారులు, రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార ంఘ అధ్యక్షులు పులి సంపత్ గౌడ్, మాజీ సహకార సంఘ అధ్యక్షులు పాక సాంబయ్య, మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జురి శ్రీనివాస్, సహకార సంఘ పాలకవర్గ సభ్యులు రంగరబోయిన జగన్, సిద్దిరెడ్డి, పాలకుర్తి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబాను పట్టుకున్న మంగపేట ఎస్ఐ

**27లీటర్ల గుడుంబా, 2ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**కేసు నమోదు**

**మంగపేట ఆగస్టు7, ప్రభాతవార్త**

మంగపేట ఎస్ఐ రవికుమార్ తన సిబ్బందితో కలిసి కమలాపురం పెట్రోలింగ్ చేయడానికి సోమవారం ఉదయం వెళ్ళుతున్న క్రమంలో అదే సమయంలో గంపోనిగూడెం వైజంక్షన్ వద్దకు రాగా ఇద్దరు వ్యక్తులు కమలాపురం వైపు నుండి ద్విచక్ర వాహనాలపై రెండు బస్తాలను వెనుక కట్టుకుని వెళ్ళుతున్న క్రమంలో పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి గుడుంబా, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కమలాపురం నుండి 2ద్విచక్ర వాహనాలపై భోరునర్సా పురం వెళ్ళుతున్న క్రమంలో ఇద్దరిని తనిఖీలు చేయగా వారి వద్ద నుండి 5లీటర్లవి 3కవర్లు, 6లీటర్లవి 2, మొత్తం 27లీటర్ల గుడుంబా ప్యాకెట్‌లు పట్టుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. వీరు కమలాపురం గ్రామానికి చెందిన పోరిక కిషన్, పోరిక గౌతమ్‌లు వీరు తక్కువ సమయంలో అధికంగా డబ్బులు సంపాదించాలని గత కొద్ది రోజుల నుండి ఇంటి వద్దనే గుడుంబా తయారు చేసి మండలం లోని భోరునర్సా పురానికి విక్రయించడానికి తీసుకు వెళ్ళుతున్నారని, వారి వద్ద నుండి 2ద్విచక్ర వాహనాలు బజాజ్ డిస్కవర్ నెంబర్ ఎపి36ఎజి-7318, హిరోహోండా గ్లామర్ రెండు వాహనాలను సీజ్ చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ పేర్కొన్నారు.




## గద్దర్‌కు ఘన నివాళులర్పించిన ఎవైఎస్



**కేసము ద్రం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు అంబేద్కర్ యువజన సంఘం కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పి ంచారు. గద్దర్ మృతి సందర్భంగా సోమవారం కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎవైసి నాయకులు మాట్లాడుతూ గద్దర్ మరణం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటన్నారు. ప్రజా గాయకుడిగా, కవిగా తెలుగు సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎవైసి మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు మందల కృష్ణమూర్తి, బెల్లంపల్లి శ్రీనివాస్, నాగెల్లి శ్రీను, సోమారపు శ్రీరాములు, మిట్టగడుపుల యాకన్న, పొలెపాకనాగరాజు, ఆదం, యాకాంబరం, వివిధ ప్రజాసంఘాల నాయకులు కంచ వెంకన్న, పొలెపాక శంకర్, లక్ష్మణ్, ఎల్లయ్య, శ్రీనాథ్, ఎలేందర్, రమేష్, రవి, సన్నీ, నవీన్, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

## అయోధ్యాపురం గ్రామాన్ని సందర్శించిన కేంద్ర బృందం

**గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం గ్రామాన్ని సోమవారం కేంద్ర బృందం సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం అందించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు కొరకు గ్రామాల ఎంపికలో భాగంగా కేంద్రబృందాలు గ్రామాలను సందర్శిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మండలంలోని అయోధ్యాపురం గ్రామాన్ని కేంద్రబృంద సభ్యులు సందర్శించి స్వచ్ఛ గ్రామం కొరకు గ్రామంలో పాటిస్తున్న పారిశుద్య చర్యలను పరిశీలించారు. గ్రామాన్ని కేంద్రబృందం సందర్శించనున్నట్లు సమాచారం అందుకున్న మండల అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో సోమవారం పర్యటించిన బృందం ఇళ్లల్లో నిర్మించుకున్న ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్య నిర్వహణ, గ్రామపంచాయతి కార్యాలయ నిర్వహణలను పరిశీలించినట్లు తెలిసింది. ఈ కేంద్రబృందం వెంట జిల్లా డిఆర్‌డిఓ అధికారులు కూడా ఉన్నట్లు తెలిసింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**



మండలంలోని ఖాదం పేట గ్రామంలో మృతుని కుటుంబానికి టిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సలేంద్ర రమణాచారి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు నర్స ంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు, సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి సహకారంతో బాదిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఒక క్వింటా బియ్యంతో పాటు నగదు రూపాయలు ఐదువేలు గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో అందించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొనుకటి రాజు, మోడల్ స్కూల్ ఎస్ఎంసి వైస్ చైర్మన్ కలకొండ లక్ష్మణమూర్తి, పెంతల బుచ్చిరెడ్డి, గూడ రాజిరెడ్డి, అరిగెల రాజు, యూత్ అద్యక్షుడు పెండ్లి రాజశేఖర్, మేడిద లక్ష్మణ్, విజేందర్, నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములను తీసుకోవాలని ఓసీ త్రీలో ధర్నా..

### ఓసీ వరద నీటితో పనికారాకుండా వ్యవసాయ భూములు
### నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్
### ఓసీలో 2గంటలు నిలిచిపోయిన వాహనాలు



**గణపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త**
మడలంలోని నగరంపల్లి శివారులోని సర్వే నంబర్.200లో గల 35ఎకరాల వ్యవసాయ భూమిని సింగరేణి యాజమాన్యం తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, ఓసీ త్రీలో రైతులందరూ ధర్నాకు దిగారు. దీంతో బొగ్గు క్వారీలోని వాహనాలు రెండు గంటల పాటు నిలిచిపోయాయి. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ..రైతుల పంట భూములకు సంబంధించినటువంటి కుంటను సింగరేణి యాజమాన్యం తీసుకొని కుంట కింద ఉన్నటువంటి పంట భూములను తీసుకోకుండా పంటలు వేసుకోవడానికి నీటి సౌకర్యం లేకుండా చేసిందని, వర్షాకాలం రావడంతో వరదనీటి అందు మొతతనం వ్యవసాయ భూముల్లో పెట్టి పంటలు పండేందుకు వీలు లేకుండా భూములు మారిపోయాయని రైతులు తెలిపారు. పంటలు పండడానికి వీలులేని వ్యవసాయ భూములను సింగరేణీ యజమాన్యం కొనుగోలు చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ భూముల విషయంలో పలుమార్లు సింగరేణీ జిఎం ప్రజాఎక్ట్ ఆఫీసర్లకు తెలియజేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ మచ్చ సాంభమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని ఇట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో రైతులను ధర్నా విరమించారు. ఈధర్నాలో సర్పంచ్ ఆలూరి కుమారస్వామి, పరుష రవి, గడ్డం రమేష్, బండారి నాగరాజు, పరకాల రాజు, పసుల భద్రయ్య, ఈర్ల రవి, జీడి రాజు, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ హ్యూమన్ ట్రాఫికింగ్ వాల్ పోస్టర్‌ను ప్రారంభించిన ఏసీపీ

**నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ,ఇంటర్నేషనల్ జస్టీస్ మిషన్‌ల సహకారంతో మానవ(బాలల) అక్రమ రవాణా నిర్మూలన గురించి మానవ (బాలల) అక్రమ రవాణాను అరికడదాం,స్టాప్ హ్యూమన్ ట్రాఫికింగ్ అని ముద్రించిన వాల్ పోస్టర్స్, బ్రోచర్లను ఏసిపి తిరుమల్ ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మానవ(బాలల) అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరం అని తెలియజేశారు. వ్యాపారంలో కొనేవారు, అమ్మేవారు,వస్తువులు అన్నట్లుగానే మానవ (బాలల) అక్రమ రవాణాలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు,బాలలే ఎక్కువగా అక్రమ రావాణాకు గురి అవుతున్నారని తెలిపారు.అపరచిత వక్తుల ఆకర్షనీయమైన మాయ మాటలకు,వారు చూపే ప్రలోభలకు గురి కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బెదిరించడం, బలవంతం చేయడం, అధికార దుర్వినియోగం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మోసం చేయడం,అపహరించడం,క్రమ రావాణా కొరకు ప్రేరేపించడం



చట్టప్రకారం నేరం అని అలా చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం గెస్ట హౌస్ ఎదురు ఆటో అడ్డాలో కాకతీయ ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లకు,ప్రయాణికులకు మానవ (బాలల) అక్రమ రావాణా జాగ్రత్తల గురించి ముద్రించిన బ్రోచర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లు తిరుమల్ గౌడ్, అశోక్, రాజేష్, సతీష్, వెంకన్న, జయరాజ్, రవీందర్, నరేందర్, రవి మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ కేసులు

### మోటార్ వెహికల్ నియమాలు పాటించాలి... గ్రేటర్ వరంగల్ ట్రాఫిక్ ఎసిపి బోజరాజు



**వరంగల్ క్రైం07 ప్రభాతవార్త:**
ద్విచక్ర వాహన దారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్ మాత్రమే ఉండాలని ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మార్పుకు కారణమైన మెకానిక్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని గ్రేటర్ వరంగల్ ట్రాఫిక్ ఎసిపి బోజరాజు హెచ్చరించారు. నగర ట్రాఫిక్ పోలీసులు సోమవారం కెయు యూనివర్సిటీ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహనాల సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంశంచేశారు. ఈ సంధర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నగరంలో గత కొన్ని రోజులుగా రోడ్డురవాణ నియమాలను అతిక్రమించి అదిక శబ్దం వచ్చే సైలెన్సర్లను గుర్తించి వాటిని తొలగించి రోడ్‌రోలర్‌తో తొక్కించి ధ్వంశం చేశారు. శబ్దకాలుశ్య నియంత్రణలో బాగంగా కంపెనీ సైలెన్సర్లను తోలగించి అదిక శబ్దంతో ఇతరులను ఇబ్బందులకు గురి చేయడం నేరమని అన్నారు. కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించు కోవాలని లేదంటే మార్పించుకున్న మార్చిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ సిఐ.సీతారెడ్డి, వరంగల్ ట్రాఫిక్ సిఐ.వెంకట్, కాజీపేట ట్రాఫిక్ సిఐ.సుజాత, ట్రాఫిక్ ఎస్సైలు వేణు, యుగంధర్, పూర్ణచంద్ర రెడ్డి, శ్రావణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త**
మండలంలోని పొనగోడు శివారు బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న క్రషర్ యాజమాన్యం చేపడుతున్న బ్లాస్టింగ్ వ్యవహారంపై గాజులగట్టు గ్రామానికి చెందిన పలువురు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. ఈమేరకు జిల్లా కేంద్రానికి తరలివెళ్లిన వీరు కలక్టరేట్‌లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో తమ ధరఖాస్తును జిల్లా కలెక్టర్‌కు అందజేసారు. అదే విధంగా గూడూరు తహసిల్దార్‌కు కూడా అదేరోజు వీరు తమ వినతిపత్రాన్ని అందజేసారు. అనంతరం రైతు కోఆర్డినేటర్ నాయిని భిక్షపతి మాట్లాడుతూ క్రషర్‌లో చేపడుతున్న భారీ బ్లాస్టింగ్ కారణంగా క్రషర్‌కు దగ్గరలో ఉన్న తమ గ్రామంలో పలువురి ఇళ్ల గోడలు దెబ్బతింటున్నాయని, క్రషర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న పంటపొలాల్లో పెద్దపెద్ద రాళ్లు ఎగిరివచ్చి పడుతున్నాయని తమ వినతి పత్రంలో పేరొ(్కన్నట్లు తెలిపారు. తమ ఫిర్యాదుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే మైనింగ్ అధికారులను సత్వర చర్యలకై ఆదేశించారని భిక్షపతి తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన దేవేందర్ కూడా ఉన్నారు.



# బాధితులకు అండగా కలెక్టర్

### పునరావాస కేంద్రంలోని ఆధార్, మీ సేవా శిబిరాల ఏర్పాటు





**ఏటూర్‌నాగారం, ఆగస్టు 07,ప్రభాతవార్త:**
ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వరద బాధితులకు అండగా, ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని పునరావాస కేంద్రంలో ప్రత్యేక ఆధార్, మీసేవా శిబిరాలను ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు సర్వం కోల్పోయిన కొండాయి, మల్యాల దొడ్ల గ్రామాల ప్రజలకు ఆధార్ కార్డులను,రేషన్ కార్డులను సోమవారం పునరావాస కేంద్రాల్లోని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ పాస్ బుక్‌లు, ఇతర సర్టిఫికెట్లు కూడా త్వరలోనే నఖీలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా బరోషా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీడి పోచం, ఏటిడిఓ దేశిరామ్, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీఓ కుమార్, కొండాయి సర్పంచ్ కాకా వెంకటేశ్వర్లు, ఈడిఎం దేవేందర్, మీసేవా కో ఆర్డినేటర్ విజయ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. దీంతో జనగామ పట్టణానికి చెందిన పుష్ప తాను నిరుపేదనని తనకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని, తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన యాదగిరి తను భూమి కొనుగోలుచేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ తన పేరు భూ రికార్డులలో లేదని తన పేరును నమోదుచేయాలని, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు వివిధ విభాగాలకు చెందిన 45 దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వసంత, సీపీవో ఇస్మాయిల్, డీవీహెచ్‌వో డాక్టర్ మనోహర్, ఎస్పీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, డీఏవో వినోద్‌కుమార్, డీఎస్‌వో రోజారాణి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.